తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం


సంపూర్ణ హాస్య మాస పత్రిక

జూన్-2022

వెల: రూ.20



తెలుగు
కార్టూనిస్టుల దినోత్సవం
విశేషాల
చిత్రమాలిక



# ఆత్మీయుల సమక్షంలో ప్రియతమ్, నవ్యల పరిణయం











ది.11.05.2022 న
హాస్యానందం సంపాదకులు శ్రీరాము భవానీ దంపతుల
పుత్రుడు చిరంజీవి ప్రియతమ్ వివాహం చి॥ నవ్యతో
ఆత్మీయుల సమక్షంలో ఆహ్లాదంగా జరిగింది.

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

నవ్వుకు కారణం ఆనందం!

**జూన్-2022**

20వ సంవత్సరం
216 వ సంచిక

*Publisher& Editor-* *Ramu.P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* A.V.M
VisweswaraRao
*Cartonist* JSR
K.Sundaresayya&
Satyavathi
J.Nageswara Rao



ముఖచిత్రం:
మాళవిక వేల్

కార్టూన్: హరగోపాల్

సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**

*Creative Team*
Dayakar
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Krishna
GopalKrishna
Venkat
Ramsheshu
Sangram
Nagisetty

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు...


| | | |
|---|---|---|
| అక్షయ తృతీయ | -కె.ఎన్.వి.ఆంజనేయులు | -14 |
| పెళ్లి గోల! | -కోరాడ అప్పలరాజు | -20 |
| ముక్కు పొడుంతో తిప్పలు | - కందర్ప మూర్తి | -28 |
| కెమేరాతో తిరిగొస్తా! | -బొందల నాగేశ్వరరావు | -32 |
| హుష్...హుష్...! | -యర్రాబత్తిన మునీంద్ర | -38 |
| కొసమెరుపు కథ | -గంగాధర్ వడ్లమన్నాటి | -42 |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| 'పన్'చదార చిలుకలు | -శంకరనారాయణ | -7 |
| నవ్వించే రాగాలు | -ఎన్.పి.ఎస్.రావు, విట్టుబాబు | -8 |
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -25 |
| ఫన్‌పంచ్ | -గుండు సుదర్శన్ | -26 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -30 |
| మాటల్లేవ్... | | -36 |


## కార్టూన్ శీర్షికలు...


| | | |
|---|---|---|
| నవ్వే మందు | -ప్రసిద్ధ | -23 |
| ఏడువారాల నగలు | - అరుణ్ | -24 |
| లాజిక్‌గాళ్ళు | - దయాకర్ | -17 |
| డ్రోన్లు బాబోయ్...డ్రోన్లు!! | - వడ్డేపల్లి వెంకటేష్ | -18 |
| కామెడీ కళ్యాణం | | -35 |
| ఆర్టూన్లు | | -41 |

2022 తెలుగు కార్టూనిస్టులదినోత్సవ మహోత్సవం (10)

'క్రోక్విల్' కథాకమామిషు (19)

భువనేశ్వర్‌లో జరిగిన
ప్రపంచ కార్టూనిస్ట్‌ల దినోత్సవ వేడుకలు (40)

ఈ నెల ప్రోత్సాహక బహుమతులు
6, 18, 22, 34, 44, 48


**సీరియల్**
ఇందు చందు-నవ్వులవిందు -కంద్లకుంట శరత్‌చంద్ర (46)









## ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు

- దయాకర్
- హరగోపాల్
- నాగిశెట్టి
- వడ్డేపల్లి వెంకటేష్
- రామ్‌శేషు
- దొరశ్రీ
- శర్మ
- టి.ఆర్.బాబు
- డి.శంకర్
- సుజాత
- వర్మ
- ప్రసిద్ధ
- డేవిడ్
- అరుణ్
- తోపల్లి ఆనంద్
- శేఖర్
- షేక్ సుభాని
- పుష్ప
- రంగాచారి
- సుధాకర్
- కన్నాజిరావు
- సుందరం
- సీతారామ్
- పెండేల
- సురేంద్ర
- పూర్ణ
- జె.ఎస్.వి.
- బొమ్మన్
- ఎమ్.ఎ.రవూఫ్
- పి.సుష్మ
- శర్మ
- టి.ఆర్.బాబు
- వనజ
- ప్రేమ్
- సునీల్
- నానిబాబు
- శ్రీ
- టి.భాస్కర్
- సునీల్

## హాయ్...హాసందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు!**

**మ**నం అడిగినా అడక్కపోయినా చాలామంది సలహాలు ఇచ్చేస్తుంటారు. ఆఫ్‌కోర్స్ మనమూ ఇస్తామనుకోండి... అయితే అడిగినప్పుడు ఇచ్చే సలహాలకు కాస్తో కూస్తో విలువ ఉంటుంది. కానీ అడక్కుండా ఇచ్చే ఉచిత సలహాలు మరీ కోపం తెప్పించేవిగా ఉంటాయి. ఎలాగంటే బస్‌లో వెళ్తున్నాం అంటే 'ట్రైన్ బెస్ట్ కదా' అంటారు? ఫలానా బ్రాండ్ ఇష్టమంటే 'ఛ!ఛ! అది బాగుండదు ఈ బ్రాండైతేనే సూపర్' అంటారు. మన ప్రమేయం లేకుండా వాళ్ళ ఇష్టాలను, కోరికలను మన మీద రుద్దేస్తుంటారు. తప్పనిసరై భరించ వలసిన పరిస్థితి... ఇక్కడే మరో గమ్మత్తు ఏమిటంటే వాళ్ళు చెప్పింది మనం పాటించకపోతే అలిగి మాట్లాడకపోవటమో... దెప్పి పొడవటమో చేస్తుంటారు. ఏదేమైనా సలహాల విషయాల్లో మనం అడగాలన్నా, చెప్పాలన్నా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే రిలేషన్స్ దెబ్బతింటాయి. అడక్కుండా ఉచిత సలహాలిచ్చేవారిని పక్కనపెడితే... మనం ఎదుటి వారిని సలహాలు అడిగినప్పుడు మాత్రం వారికి, మనకి ఉన్న అవగాహనకు లోబడే అడగాలి. ఒకే భావాలు, అర్థం చేసుకునే మనస్తత్వం ఉంటేనే మంచిది. ఇక మనం ఎట్టిపరిస్థితుల్లో అడక్కుండా సలహాలివ్వకపోవడమే మంచిది. అడిగినప్పుడు మాత్రం అడిగారు కదా అని ఏదో చెప్పేయకుండా పనికొచ్చేదే చెబుదాం! తెలియకపోతే 'తెలీదని' చెప్తే వ్యక్తిత్వంలో మరోమెట్టు ఎక్కినవాళ్ళమవుతాం! అనవసరమైన ఉచిత సలహాలు ఇచ్చే వారిని అందరూ ఎలా చూస్తారో మనకు తెలిసినప్పుడు... ఆ కోవలోకి మనం చేరకుండా జాగ్రత్త వహించి మన వ్యక్తిత్వాన్ని కాపాడుకుందాం!

అందరూ హాయిగా... ఆనందంగా... ఆరోగ్యంగా... ఉండాలని కోరుకుంటూ.....






✦ **ఓ పాఠకుడు, హైదరాబాద్**

**మ**చ్చుకైనా అపహాస్యం లేకుండా, శుద్ధమైన హాస్యం అందిస్తున్న హాస్యానందం బృందానికి శతకోటి ధన్యవాదాలు మరియు అభినంద నలు. ఎవరి మనసు నొప్పించకుండా... హేళన లేకుండా మంచి హాస్యం అందిస్తున్న మీ పత్రిక మంచి ఔషధం ఇస్తున్న డాక్టర్ లాంటిది. ఎస్! అవును హాస్యానందం ఒక డాక్టర్+ సంతోషపూరిత నిర్వహకుడు... ఇన్ని పోటీలు పెట్టి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించే పత్రిక కేవలం హాస్యానందం ఒక్కటే! ధన్యవాదములు.

✦ **మనోజ్ కుమార్.గుత్తి, యు.ఎస్.ఎ**

**హా**స్యానందం... పేరుకు తగ్గట్టు మీరు నిర్వహిస్తున్న పత్రిక చాలా బాగుంటుంది. మే నెల తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా మీరు వెలువరించిన కార్టూన్ల ప్రత్యేక సంచిక నిజంగా గొప్ప సంచిక. ఇలా ఓ తెలుగు పత్రికని చూడటం గర్వంగా ఫీలౌ తున్నాం. మీ కృషి ప్రతి పేజీలో కనిపిస్తోంది. ఇంతమంది కార్టూ నిస్టులను సమన్వయం చేసి మీరు రూపొందించిన హాస్యానందం దాచుకోవల్సిన సంచిక!




✦ **పి.హైమావతి, హైదరాబాద్**

**మే** సంచిక పూర్తి కార్టూన్లతో రూపొందిన హాస్యానందం చూసి థ్రిల్ ఫీలయ్యాము. ముఖ్యంగా క్యాప్షన్‌లెస్ కార్టూన్లతో రూపొం దిన ఈ సంచిక మన కార్టూనిస్టుల ప్రొఫైల్‌గా భావించవచ్చు. ఇంత మంచి సంచిక అందించిన మీకు అభినందనలు.

✦ **ఆర్.గోపాలకృష్ణ, తిరుపతి**

**క్యా**ప్షన్‌లెస్ కార్టూన్లతో రూపొదించిన మే హాస్యానందం ప్రత్యేక సంచిక అద్భుతం! ముఖచిత్రం నుండి తన ప్రత్యేకతని చాటుకున్న హాస్యానందం తెలుగు పత్రికల్లో ఎప్పటికీ ముందు వరుసల్లో ఉంటుందనేది సత్యం! క్యాప్షన్‌లెస్ కార్టూన్లతో ఒక ప్రత్యేక సంచిక రూపొందించాలనే ఆలోచన, దాన్ని ఆచరణలో పెట్టడం ఒక్క హాస్యానందానికే సాధ్యం. మీ కృషికి అభినందనలు.

✦ **రాయపూడి స్నేహలత, చెన్నై**

**మే** హాస్యానందం సింప్లీ సూపర్!... ఒక పత్రికని ఎంత విభిన్నంగా విడుదల చేయొచ్చో హాస్యానందం నిరూపించింది. పూర్తి కార్టూన్లతో రూపొందిన ఈ సంచిక నవ్వుల గుచ్ఛంగా మాకు అందించిన మీకు కృతజ్ఞతపూర్వక అభినందనలు. మీకు ఆ భగవంతుని ఆశీ స్సులు ఎల్లప్పుడూ ఉండాలని మా కోరిక.

## గుండ్రాంపల్లి గ్రంధాలయం మరియు సమాచారం కేంద్రం (స్వచ్ఛంద గ్రంధాలయం)



**గుం**డ్రాంపల్లి, చిట్యాల మండలం, నల్లగొండ జిల్లా ( హైదరా బాద్ కు 60 కిలో మీటర్ల దూరం) లో ఉన్న ఈ గ్రంథాలయాన్ని ప్రముఖ విద్యావేత్త శ్రీ చుక్కా రామయ్య గారు, శ్రీ గాదె వినోద్ రెడ్డి గారు 14, ఏప్రిల్, 2006 న ప్రారంభించారు.

సాధారణ పరిస్థితులకు భిన్నంగా మొత్తం 24 మంది సభ్యులు మొదటి విరాళంగా ఒకొక్కరూ 500 రూపాయలు చొప్పున మొత్తం రూ 12000/-ఇవ్వడమే కాకుండా పుస్తకాలు దానం చేయండి అనే పత్రికా ప్రకటన ద్వారా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నలు వైపులా వేలాది పుస్తకాలను ఫర్నీచర్‌ను సేకరించడం జరిగింది. గ్రంథాలయానికి నెల వారి నిర్వహణా ఖర్చులను కమిటీ సభ్యులే భరిస్తూ వస్తున్నారు

ఈ గ్రంథాలయంలో యువతకు ఉపయోగ పడే కెరీర్ గైడేన్స్, వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలు, సామాజిక శాస్త్రాలు, డిక్షనరీలు, బేసిక్ ఇంగ్లిష్ పుస్తకాలు, వ్యక్తిత్వ వికాసం పుస్తకాలు, వివిధ కథలు , సాహిత్య పుస్తకాలు ఉన్నాయి.

ఆనాడు గుండ్రాంపల్లిలో అంతర్జాల సౌకర్యం కల గానే ఉన్న సందర్భంలో స్వచ్ఛంద గ్రంథాలయం సమాచార కేంద్రంలో అంతర్జాలం ఏర్పాటు చేసి గ్రామ యువకులకు ఉచిత సేవలు అందించడం జరిగింది. ప్రభుత్వ/ప్రైవేట్ విద్యా సంస్థల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలను అందించడం వారికి తగిన పారితోషికం అందించి వారి ఉన్నత చదువులు చదివేందుకు సహాయపడుతున్నాము.

**విన్నపం:** గ్రంథాలయానికి నిత్యం వచ్చే పాఠకుల రద్దీ దృష్ట్యా అదనపు గదుల నిర్మాణం (ఇంటర్నెట్ విభాగం, మహిళా విభాగం, పిల్లల విభాగం) కోసం దాతల నుండి వస్తు, ధన, పుస్తక రూపేణ విరాళాలు కోరడమైనది.

దాతలు, ఉన్నతులు సహకరించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాము. ఆసక్తి కల వారు 9849530788 నెంబర్‌ను సంప్రదించగలరు.

**-అనుముల శ్రీనివాస్,** వ్యవస్థాపక అధ్యక్షులు.



# 'పన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ

*Cartoons: Ramseshu*

పాపం! జీతం...
ఆఫీసులోనూ...
ఇంట్లోనూ 'కోత'కు
గురయ్యేది!





గాడిద గుడ్డు అని తిట్టొద్దు!
'గాడ్ ది గుడ్' అనుకో!

ఆస్తి
ఉన్నవాడికే
'విల్'
పవర్!





పెళ్ళి
'క్యాస్ట్'లీ
అఫైర్!



మృత్యు దేవత
తీసేవి
'ఖూనీ'
రాగాలు



ఎలర్జీ!...
గిట్టనివాడి మీద
పోరుకు
'ఎనర్జీ!'

పిల్లల్లో
ఎక్కువమంది
'బట్టి' విక్ర'మార్కులే!'



క్రూయలిటీ
వద్దు!...
నావెల్టీ
ముద్దు!






భర్తలు నోరు తెరవగలిగిన
రోజే ప్రపంచానికే నిజమైన
స్వాతంత్ర్యం వచ్చిన
రోజు!



పాపం
చేసే వాళ్ళూ
'సిన్' సి'యర్లే!

# నవ్వించే రాగాలు

**మంచి మనసులు చిత్రం లోని**
**మామా ..మామా..మామా– పాటకు పారడి**

**-ఎన్.పి.ఎస్.రావు, న్యూజిలాండ్**

***(విజయ్ మాల్యా లండన్ పారిపోయిన నేపథ్యం లో మాల్యాకి బ్యాంకు వారికీ జరిగిన ఊహా జనితమైన సంభాషణ ఈ పాట)***

బ్యాంకు: మాల్యా... మాల్యా... మాల్యా...
మాల్యా: ఏమోయ్ బ్యాంకు బాయ్యా...
బ్యాంకు: ముట్టుకుంటె ములిగిపోవు పరిస్థితిలో బ్యాంకులుంటే
విదేశాలు తిరుగుతావు మరియాదా...
లోను కట్టకుండా జారుకుంటే తప్పు కాదా?...
మాల్యా: ఇంటరెస్టు రేట్లు దింపి గాలమేసి లాగి లాగి...
ఋణ మేళా చేయువారు మీరు కారా?...
నేడు మా మీద ఏడుస్తారు వింత కాదా?...
బ్యాంకు: పోలీసులు నీ దాకా రాకనే...
నీకు చేతి మీద సంకెళ్ళు పడకనే... సిగ్గు లేక...ఆహా...
సిగ్గు లేక ఎగ్గు లేక సూటు బూటు వేసుకొని
టింగు రంగ మంటు లండన్ తిరగొచ్చునా...
దేశం తిరిగి రాక నువ్వక్కడ మెలగొచ్చునా...
**॥మాల్యా...మాల్యా....మాల్యా....॥**
మాల్యా: కేసులన్ని మూసేసుకు పోకముందే..
ఆహా దాచుకున్న సొమ్మంతా తినక ముందే...
మాయ చేసి..గాలమేసి...మాటలాడి .. కూపి లాగి..
లండన్ ఒదిలి రమ్మంటూ చెప్పొచ్చునా?
మీరు మర్మమెరిగి ఈ మాట అడగొచ్చునా??
బ్యాంకు: కొత్త బ్యాంకు కంట బడితే వెంట బడుదురు
అబ్బో తెలివంతా ఒలక బోసి కొల్ల గొడుదురు..
బ్యాంకు బ్యాంకు మీద వాలి...
లోను లన్ని ఎగియ గొట్టు
పెద్ద వాళ్ళ జిత్తులన్ని తెలుసు లేవయా ..
మా కొంప ముంచు కథలన్నీ విన్నామయా...
మాల్యా: కొత్త కొత్త ఖాతాలను తెరచువారు...
రోజూ చిత్రంగా బ్యాంకుల్ని మార్చువారు...
మాలాటోళ్ళుంటారు... టక్కులు చేస్తుంటారు...
నువ్వన్నది నిజమైనా నే రానయ్యా...
దేశం రాకుండా ఉంటేనే బతుకుతానయా...
బ్యాంకు: సిగ్గు ఎగ్గు వుండాలి... చీము నెత్తురుండాలి...
జాగు లేక సొమ్ము కట్టి ఆదుకోవయ....
మొత్తం చెల్లిస్తే నీకింకా అడ్డు లేదయా...
**॥మాల్యా...మాల్యా....మాల్యా....॥**



# టీశతకం

**-విట్టుబాబు**

రహదారిని టీ కొట్టున
నహరహముం బూట కూళ్ళ యంగడి లోనన్
విహితములే నినుఁ ద్రాగుట
రహి వుట్టద నాట్యమాడు రసనంగొన 'టీ'. 40

సాకారముఁ జేసుకొనగ
మా కలలం బోవు మేలు మార్గములందున్
నీ కొట్టే కంటఁ బడిన
గోధుమ వర్ణపు దానా!
బాధలలో తోడువైతి బంగరుదానా!
మేధను మధించు చణవే
సాధకబాధకములందు సంసారికి 'టీ'. 42

నినుఁ ద్రావినఁ దేలు మనము
నినుఁ ద్రావిన బద్ధకంపు నీరసము విడున్
నినుఁ ద్రావిన మత్తు వదలు
నినుఁ ద్రావిన నాకమికను నేలకు దిగు, 'టీ'! 43

నినుఁ ద్రావితి నియమంబున
నినుఁ ద్రావితి మరులుగొంటి నిక్కితి నేనే
నినుఁ ద్రావితి ప్రతి దినమున
నినుఁ ద్రావితి ధన్యుడైతి నేర్పరివే 'టీ'. 44

నినుఁ ద్రావని వారు నరులె?
నినుఁ ద్రావని వారి మనము నిస్తేజములే
నినుఁ ద్రావని బ్రతుకు వృథా
నినుఁ ద్రావని వారి సిరులు నిష్ఫలమే 'టీ'. 45

ఘాటగు మిరియపు గింజల
నీటను మరగించి గుడము, నిన్ గలుపంగాఁ
బూటకుఁ బూటకుఁ ద్రావిన
నోటిల్లద రోగజాలమో బెల్లం 'టీ'. 46

నినుఁ గొన లాభాలెన్నో
నినుఁ ద్రావిన రక్తపోటు నిలకడగనగున్
మనమున నుత్తేజ మలరుఁ
దనుపు నడచి గుండెపోటు ధన్వన్తరి 'టీ'. 47

# మినీ హాస్య కథల పోటీ

**శ్రీ గుడిబండి వెంకటరెడ్డిగారు**

**హాస్యానందం** సౌజన్యంతో
మినీ హాస్య కథల పోటీని ప్రకటించారు. రచయితలు, రచయిత్రులందరూ పాల్గొని ఈ పోటీని విజయవంతం చేయాలని హాస్యానందం కోరుకుంటోంది.

**ఒకో కథకి రూ.1000/-లు చొప్పన పది బహుమతులు**

**కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ- జులై,1, 2022.**

**కథలు** ఈ మెయిల్‌కి పంపండి-
**hasyanandampoteelu@gmail.com**

- ✦ కథలు హాస్యభరితంగా ఉండాలి. అసభ్యకర మైన హాస్యం నిషిద్ధం! కొసమెరుపుకు ప్రాధాన్యం!
- ✦ కథలు టైపింగ్‌లో ఒక పేజీ, రాత ప్రతి రెండు పేజీల్లో రావలెను. మీ పేరు ఫోన్ నెంబర్ కథ చివర్లో అదే పేజీలో రావలెను.
- ✦ బహుమతి పొందిన కథలు ఆగష్టు హాస్యానందం సంచికలో ప్రచురించబడుతుంది.



# శ్రీ అన్నెపు సన్యాసిరావు స్మారక కార్టూన్ పోటీలు

**హాస్యానందం** సౌజన్యంతో **శ్రీమతి హైమావతి గారు** తన భర్తగారి పేరిట ఈ కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నారు. కార్టూనిస్టులందరూ పాల్గొని ఈ పోటీని విజయవంతం చేయాల్సిందిగా మనవి

| | |
|---|---|
| మొదటి బహుమతి: | రూ.1000/-లు |
| రెండవ బహుమతి: | రూ.800/-లు |
| ప్రత్యేక బహుమతులు (10): | రూ.300/-లు చొప్పన |

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరు తేదీ- జూన్,20-2022.**

**కార్టూన్లు** ఈ మెయిల్‌కి పంపండి-
**hasyanandampoteelu@gmail.com**

- ✦ కార్టూన్లు అశ్లీలంగా ఉండకూడదు.
- ✦ కార్టూన్లు **'దీర్ఘచతురస్రం'**లో మాత్రమే వేయవలెను.
- ✦ బహుమతి పొందిన కార్టూన్లు ఆగష్టు హాస్యానందం సంచికలో ప్రచురించబడుతుంది.



# ముళ్లపూడి
# సింగిల్‌పేజీ హాస్యకథల పోటీ ఫలితాలు
# వచ్చే సంచికలో







# 2022 తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ మహోత్సవం






**వే**సవి సూరీడు కన్నెర్ర చేస్తూ ఉదయం నుంచీ చిటపటలాడిస్తుంటే మాడిపోతున్న ముఖాలపై నవ్వులు పూయించేందుకు కంకణం కట్టుకున్న హాస్యానందం, సత్కాళా భారతి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో మే 20 సాయంత్రం 11వ 'తెలుగు కార్టూనిస్ట్లదినోత్సవ' సంబరాలు సందడిగా ఆనందంగా జరిగింది.

ఇది మా పండుగ... మన పండుగ అని... దేశం నలుమూలలనుండి కార్టూనిస్టులు, కార్టూన్ ఇష్టులు ఈ నవ్వుల పండుగకు తరలి వచ్చారు.

కార్టూనిస్ట్ల దినోత్సవానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విచ్చేయడం కార్య క్రమానికి నిండుదనం తెచ్చింది. **తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణ, తెలంగాణ సాంస్కృతిక డైరక్టర్ మామిడి హరికృష్ణ, ప్రముఖ సాహితీవేత్త- శ్రీ ఓలేటి పార్వతీశం, ప్రముఖ దర్శకులు శ్రీ శివనాగేశ్వరరావు, ప్రముఖ కార్టూనిస్టు, క్యారికేచరిస్ట్ శ్రీ శంకర్, జి.వి.ఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ గుదిబండి వెంకటరెడ్డి, బాపూరమణ అకాడమీ కార్యదర్శి శ్రీ వి.సుబ్బరాజు, శ్రీదైవజ్ఞ శర్మ వేదికనలంకరించారు.**

వ్యాఖ్యాత్రి ప్రియాంక సభకు ఆహ్వానం పలుకగా... శ్రీ ఓలేటి పార్వతీశం హుందాగా ఆద్యంతం సభని నడిపించారు.

**డాక్టర్ కె.వి.రమణ గారి ఆశీస్సులతో, హాస్యానందం నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు, శ్రీకమ్మదనం జగదీశ్వరాచారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు, NCCF నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు** బహుమతులు అందజేసారు.

ప్రముఖ కార్టూనిస్టు శ్రీ డి.శంకర్, హాస్యానందం సంపాదకులు శ్రీ పి.రాముగారి చిత్రపటం చిత్రించి వేదికపై శ్రీ కె.వి.రమణగారి చేతులమీదుగా అందజేసారు.

సభలో అందరూ ఆద్యాంతం ఉల్లాసంగా పాల్గొన్నారు.








## తలిశెట్టి రామారావు- మొదటి బహుమతి గ్రహీత



**తొ**లి తెలుగు కార్టూనిస్టు శ్రీ తలిశెట్టి రామారావు అవార్డు నాకు రావడం మాటల్లో చెప్పలేని మధురానుభూతి! సభలో ఆశీనులైన పెద్దలంతా కలిసి ఆ అవార్డు నాకందిస్తుంటే స్వయానా శ్రీ తలిశెట్టి రామారావు గారే నాకోసం 130 యేళ్లు ముందుకొచ్చి అందించినట్టుగా అనుభూతి చెందాను.

న్యాయనిర్ణేతలకి, రవీంద్రభారతి వేదికపైకి నేను రాగలిగే మార్గం సుగమం చేస్తూ నన్ను ఆశీర్వదించిన హాస్యానందం ఎడిటర్ శ్రీరాము గారికి, ఎందరో మరెందరో పెద్దలు ఎవరి పేరు చెబితే ఎవరిని తక్కువ చేయడం అవుతుందో తెలీని నేను శిరసువంచి మనఃపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. **-మీ వందనశ్రీనివాస్, విశాఖపట్నం**

## శేఖర్ అవార్డు గ్రహీత



**గ**తించిన శేఖర్‌తో తనకు వ్యక్తిగతంగా చాలా సన్నిహిత సంబంధం ఉండేది. తరచుగా లేఖలు రాయడం ద్వారా నా అనుభవాలను, కార్టూన్‌ల భావాలను పంచుకునే వాడిని. నా సన్నిహిత మిత్రుని పేరుతో ఏర్పాటు చేసిన ఈ శేఖర్ అవార్డు నాకు లభించడం అదృష్టంగా, అవినాభావ సంబంధంగా భావిస్తున్నాను.

**-శేఖర్, రాజమహేంద్రవరం**

## బాపురమణ పురస్కార గ్రహీత



**తె**లుగు మహామహులు బాపు-రమణ గార్ల పేరుతో ఇచ్చే బాపురమణ పురస్కారానికి ఈ సంవత్సరం నన్ను ఎంపిక చేసి, మే20 వ తేదీన రవీంద్రభారతిలో జరిగిన కన్నుల పండుగ వేడుకలో, ప్రముఖుల చేతులమీదుగా బహుమతి ప్రదానం చేసినందుకు ఎంతో సంతోషం కలిగింది. అందుకు బాపురమణ నిర్వాహకులు బ్నింగారికి, వి.సుబ్బరాజు గారికి, సెలక్షన్ కమిటీకి, హాస్యానందం రాము గారికి కృతజ్ఞతలు.

పోటీల ద్వారా మంచి కార్టూన్లు వెలికి తీసుకురావడమే కాకుండా, కొత్త కార్టూనిస్టులకు కూడా ఇతోధిక ప్రోత్సాహం అందిస్తున్న నిర్వాహకులు, స్పాన్సర్స్ నిజంగా అభినందనీయులు.

**- ప్రసిద్ధ**

## రాగతి పండరి పురస్కారం & రాజలక్ష్మిజయదేవ్ పురస్కార గ్రహీత



**తె**లుగు కార్టూనిస్టుల దినోత్సవం నాడు మా కార్టూనిస్టులకు అండగా నిలిచి పండుగలా చేస్తున్న ఎడిటర్ రాముగారికి మా శుభాకాంక్షలు. ఆడవాళ్లు కార్టూన్లు వేస్తారా? అనే కాలంలో రాగతి పండరిగారు, తన బలహీనతను బలంగా చేసుకుని తన పేరును సువర్ణాక్షరాలతో రాసేట్టు చేశారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని నేను నా కార్టూన్ ప్రయాణాన్ని మొదలు పెట్టి నేడు ప్రముఖుల సమక్షంలో రాగతి పండరి పురస్కారాన్ని అందుకున్నాను. నా ఆనందం చెప్పనలవి కాదు. అలాగే డా. జయదేవ్‌బాబు గారి సతీమణి రాజలక్ష్మి జయదేవ్ గారి పురస్కారం మొదటిసారిగా నేను అందుకోవడం ఒకింత గర్వంగా ఉంది. ఎడిటర్ రాముగారు ఈ రోజు ఎంతో శ్రమకోర్చి పండగలా జరపడానికి శక్తికి మించి కృషి చేశారు. వారి ఉన్నత వ్యక్తిత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అలాగే సత్కళాభారతి, బాపురమణ అకాడమీ మరియు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖా వారికి ఈ పండుగను మరింత శోభాయమానంగా చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలుగు కార్టూన్ వర్థిల్లాలి

**-సునీల దీక్షిత్, హైదరాబాద్**

### తలిశెట్టి రామారావు స్మారక- రెండవ బహుమతి గ్రహీత



తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా, రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉంది.

చాలారోజుల తరువాత ఎంతోమంది ప్రముఖ కార్టూనిస్టులను కలుసుకునే అవకాశం దక్కింది. ప్రముఖుల చేతుల మీదుగా తొలితరం కార్టూనిస్టు తలిశెట్టి రామారావు స్మారక కార్టూన్ పోటీలో రెండవ బహుమతి అందుకున్నాను.

అలాగే నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూన్ ఫోరం నిర్వహించిన పోటీలో మరో బహుమతి కూడా తీసుకున్నాను.

ఒకే వేదికపై రెండు బహుమతులు మహామహుల చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించిన హాస్యానందం రామూగారికి హృదయపూర్వక ధన్యవాదాలు. -పైడి శ్రీనివాస్

### తలిశెట్టి రామారావు స్మారక-మూడవ బహుమతి గ్రహీత



తెలుగు కార్టూన్ ఉన్నతస్థాయిలో సగౌరవంగా తలెత్తుకు నిలిచేలా చేసే మహాప్రయత్నంలో భాగంగా హాస్యానందం రాముగారు ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా భారీ స్థాయిలో కార్టూన్ పోటీలు నిర్వహించి, తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం నాడు (20,మే,2022) రవీంద్రభారతి(హైదరాబాద్)లో విశిష్ట అతిథుల సమక్షంలో జరిపిన సభ ఎప్పటిలాగే అద్భుతంగా జరిగింది. మా కార్టూనిస్ట్‌లు ఓ పండుగలా భావించే ఆ సుదినం కోసం ఎప్పుడూ ఎదురు చూస్తూంటాము. అలాంటి ఈ సభలో తలిశెట్టి రామారావు స్మారక కార్టూన్ పోటీలో మూడవ బహుమతి తీసుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. మాకు సంతోషాన్నీ, ప్రోత్సాహాన్ని అందిస్తున్న రాముగారికి ధన్యవాదాలు తెలుపుతూ, హాస్యానందం ఇలాగే దిన దినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. -మీ శ్రీనివాస్('శ్రీ'), అనంతపురం

## శ్రీకమ్మదనం జగదీశ్వరాచారిగారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం








## NCCF కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం






# తలిశెట్టి రామారావు స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం





















# అక్షయ తృతీయ



కోనే నాగ వెంకట ఆంజనేయులు,
9290660220

**ఆ రోజు అక్షయ తృతీయ. ఆ రోజు చిన్నమెత్తు బంగారం కొన్నా ఎన్నో శుభాలు చేకూరుతాయనీ, ఏడాదంతా అలా బంగారం కొంటూనే ఉంటామని నమ్మి జనాలు బంగారం దుకాణాల్ని కిక్కిరిసి పోయేలా చేసే రోజు అది.**

కొంగు బంగార్రాజు కొత్తగా బంగారు నగల దుకాణం ప్రారంభించిన తరువాత మొదటిసారి వచ్చిన అక్షయ తృతీయ ఆ రోజు. షోగ్గా ఉంటుందని తన దుకాణానికి ఇంగ్లీషులో తన పేరుతో 'కె.బి. ఆర్.జ్యూయలర్స్' అని పెట్టుకున్నాడు.

అక్షయ తృతీయనాడు అమ్మకాలు జోరుగా సాగాలంటే ఆ రోజు న్యూస్ పేపర్లలో పూర్తి పేజీ ప్రకటన యివ్వమని ఎవరో సలహా యివ్వడంతో – ఆ రోజు వచ్చే దిన పత్రికలు అన్నింటిలో మొదటి పేజీలో వచ్చేలా పూర్తి పేజీ ప్రకటన యిచ్చాడు కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బంగార్రాజు.

ఉదయాన్నే ఆ పేపర్లు అన్నీ ముందేసుకుని పెద్ద పెద్ద అక్షరాల్లో వచ్చిన తన కె.బి.ఆర్.జ్యూయలర్స్ ప్రకటన చూసుకుని మురిసిపోతున్నాడు బంగార్రాజు.

అలా ఆ పేపర్లు తిరగేస్తుంటే లోపలి పేజీలో ఎక్కడో ఒక చోట పావు పేజీ విస్తీర్ణంలో 'పైడిరాజు జ్యూయలర్స్' దుకాణం ప్రకటన కనిపించింది చిన్న అక్షరాల్లో.

తను షాపు పెట్టిన రెండు నెలల తరువాత తన షాపుకి ఎదురుగా రోడ్డుకి అవతల పైడిరాజు బంగారు నగల దుకాణం పెట్టేడు. ఆ 'పైడిరాజు జ్యూయలర్స్' వ్యాపార ప్రకటనే బంగార్రాజు చూసింది.

డబ్బులు తక్కువ అవుతాయని పైడిరాజు అలా లోపలి పేజీలో పావు పేజీ ప్రకటన యిచ్చాడని తెలిసి నవ్వుకున్నాడు.

అంత లోపలి పేజీలో వేయించుకున్న ప్రకటన ఎవరు చూస్తారు? ఎవరు వస్తారు దుకాణానికి అని అనుకున్నాడు కూడా మనసులోనే.

దానికి తోడు 'పైడిరాజు జ్యూయలర్స్' పేరు ఏమైనా ఆకర్షణీయంగా ఉందా అనుకుంటూ మళ్లీ నవ్వుకున్నాడు బంగార్రాజు.

త్వర త్వరగా తన పనులన్నీ ముగించుకుని తొమిదిన్నరకల్లా మెయిన్‌రోడ్‌లో ఉన్న తన కె.బి.ఆర్.జ్యూయలరీ దుకాణానికి చేరుకున్నాడు.

అప్పటికే దుకాణంలో పని చేసే సేల్స్‌మెన్, మిగతా వర్కర్స్ అందరూ షాపు దగ్గరకి వచ్చేసి ఉన్నారు.

దుకాణం తెరిచి శుభ్రం చేసుకుని పదయ్యే సరికి సేల్స్‌మెన్ అందరూ తమ తమ కౌంటర్స్ దగ్గరకు చేరిపోయి కస్టమర్స్ రాక కోసం ఎదురు చూడసాగేరు.

వాళ్ళ వెనుక ఉన్న అద్దాల షో కేసుల్లో అనేక రకాల బంగారు ఆభరణాలు తళతళా మెరిసిపోతున్నాయి.

ఈ రోజు కోసమే అనేక రకాల డిజైన్లలో ఆభరణాలు తయారు చేయించాడు బంగార్రాజు.

సమయం గడుస్తోంది. పదిన్నర అయింది. ఆ సరికి కొనుగోలు దారులతో దుకాణం కిక్కిరిసి పోయి ఉండాలనీ, ఉంటుందనీ ఆశించిన బంగార్రాజు కొంచెం నిరాశ పడ్డాడు. అప్పటికి తన దుకాణంలో ఒక్క కస్టమర్ కూడా అడుగు పెట్టలేదు.


పైగా తన షాపుకి ఎదురుగా, తన దుకాణం కంటే చిన్నదైన పైడిరాజు జ్యూయలర్స్ అప్పుడే కొనుగోలుదారులతో సందడి సందడిగా కనబడుతోంది.

సమయం పదకొండు గంటలు దాటింది. బంగార్రాజు దుకాణంలో కొనుగోలుదారుల జాడే లేదు.

అదే సమయంలో 'పైడిరాజు జ్యూయలర్స్' కస్టమర్స్‌తో కిటకిట లాడుతోంది.

బంగార్రాజుకి ఆశ్చర్యం కలిగింది.

అదేమిటి? అన్ని పేపర్లలో తన దుకాణం గురించి ఫుల్‌పేజీ ప్రకటనలు యిచ్చాడు కదా! – తమ దుకాణంలో లభించే ఆభరణాల



రంగుల ఫొటోలతో సహా.

పైగా ప్రతీ ఆభరణం కొనుగోలుపైనా ఆకర్షణీయమైన డిస్కౌంట్ కూడా లభిస్తుందని పెద్ద పెద్ద అక్షరాల్లో రాయించాడు కూడా.

తన ప్రకటనలో పావువంతు – అదీ న్యూస్ పేపర్ లోపలి పేజీలో ఎక్కడో ప్రకటన యిచ్చిన 'పైడి రాజు జ్యూయలర్స్' కొనుగోలుదారులతో కిట కిట లాడుతూ ఉండడం మరింత ఆశ్చర్యం కలిగించింది బంగార్రాజుకి.

పన్నెండు గంటలైనా బంగార్రాజు దుకాణంలో ఒకటీ, ఆరా కస్టమర్స్ తప్ప 'కిటకిట' లేదు.

ఆ వచ్చిన వాళ్లలో కూడా కొందరు తన షాపులోని నగలు పరికించి మరీ – కొనే ఉద్దేశం లేనట్టు అవి అక్కడే పడేసి షాపు దిగి రోడ్డు దాటి... అప్పటికే జనంతో నిండిపోయి ఉన్న పైడిరాజు షాపులోకి దూరడం మరీ కంటగింపుగా ఉంది.

ఎందుకిలా జరుగుతోంది?...

అర్థం కాక జుట్టు పీక్కోడానికి ప్రయత్నించబోయి తనది బట్టతల అని గుర్తు రావడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

రాత్రి ఎనిమిది గంటల వరకూ పరిస్థితిలో మార్పు లేదు.

ఎదురుగా కనిపిస్తున్న పైడిరాజు షాపులో యింకా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి గానీ తన షాపులో అమ్మకాలు అంతంత మాత్రమే.



## ఈ నెల ప్రోత్సాహక బహుమతి -రూ.1000/-లు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి** **రూ.1000/-లు బహుమతిగా** ఇస్తున్నారు.






అన్ని లక్షలు ధారపోసి ప్రతీ న్యూస్ పేపర్లోనూ యిచ్చిన ప్రకటనల ఖర్చు వృధా అయిపోయిందే.

రాత్రి పది గంటలకు కూడా పరిస్థితిలో మార్పు లేదు.

చివరికి పదకొండు గంటలకు వర్కర్స్‌ని పంపేసి దుకాణానికి తాళాలు వేసి బయటకు వచ్చాడు బంగారాజు.

అదే సమయానికి పైడిరాజు చివరి కస్టమర్‌ని కూడా పంపేసి తన దుకాణం సర్దేసి తాళాలు వేసేశాడు.

బరువైన కాష్ బాగ్‌తో... తన బండిలో యింటికి బయలుదేరి వెళ్ళిపోయాడు.

బంగారాజు ఓ భారమైన నిట్టూర్పు విడిచి తను కూడా యింటికి బయలుదేరేడు.

ఇంటికి చేరిన వెంటనే బంగారాజు తన బావమరిది రత్నాకర్‌కి ఫోన్ చేసి పరిస్థితి వివరించి చెప్పేడు.

తను అన్ని పేపర్లలోనూ పూర్తి పేజీ ప్రకటనలు అదీ మొదటి పేజీలో యిచ్చినా స్పందించని జనం... పావు పేజీ ప్రకటన మాత్రమే యిచ్చిన పైడిరాజు దుకాణం మీదికి ఎగబడడం లోని ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని వాపోయాడు.

బంగారాజు బావమరిది రత్నాకర్ గొప్ప మేధావి అని వాళ్ళ కుటుంబాల్లో గొప్ప పేరు గాంచాడు... ఎవరికి ఏ సమస్య వచ్చినా మంచి మంచి సలహాలు యిచ్చి ఆపదలను తొలగిస్తాడని అందరూ నమ్ముతారు.


జరిగినది అంతా విన్న రత్నాకర్ ఫోన్ లోనే పెద్దగా నవ్వేశాడు... చిన్నగా నవ్వితే ఫోన్‌లో బావగారికి వినిపించదని.

"ఆ నవ్వేంట్రా?!" అసలే చికాకులో ఉన్నాడేమో... మరింత చిరాగ్గా అన్నాడు బంగారాజు.

"న్యూస్ పేపర్లలో పూర్తి పేజీ ప్రకటనలు యివ్వడమే నువ్వు చేసిన అతి పెద్ద తప్పు బావా!" తాపీగా చెప్పేడు.

"అదేమిటి?!!... ఫుల్‌పేజీ ప్రకటనలు యిచ్చిన మన షాపుకి రాకుండా... పావు పేజీ ప్రకటన యిచ్చిన పైడిరాజు షాపు జనంతో కిక్కిరిసి పోవడం ఏమిటో నాకు అర్థం కావడం లేదురా!" బాధగా అన్నాడు.

"అదే అందరూ చేసే తప్పు బావా! నిజం చెప్పాలంటే మొదటి పేజీలో ఫుల్‌పేజీ ప్రకటన యిచ్చామని గొప్పగా చెప్పుకుంటారు. కానీ ఫుల్‌పేజీ ప్రకటన అదీ మొదటి పేజీలో యిస్తే దాన్ని ఎవరూ చూడరు... చదవరు... పట్టించుకోరు... ఎందుకంటే ఆ పేజీలో ఏ వార్తా కూడా ఉండదు కదా. అందుకే దాని వైపు దృష్టి కూడా పెట్టకుండా గబగబా లోపల వార్తలు ఉన్న పేజీల్లోకి వెళ్లిపోయి హెడ్ లైన్స్



ఏమిటా అన్న కుతూహలంతో ముందు అవే చూస్తారు. పేపర్ అంతా ఒకసారి చదివేసిన తరువాత మళ్ళీ మరోసారి పేపర్ తిరగేసి ప్రకటనలు చూసేంత ఓపికా, సమయం ఎవరి దగ్గరా ఉండవు బావా!" వివరంగా చెప్పేడు రత్నాకర్.

"మరి చిన్న ప్రకటనల సంగతో?" అదీ అడిగేడు బంగార్రాజు.

"అదే చెప్పబోతున్నాను బావా! పైడిరాజు పావు పేజీ ప్రకటనే యిచ్చాడు కదా!... అంటే ఆ పేజీలో యింకా మూడు వంతుల చోటు లో వార్తలే ఉంటాయి కదా... ఆ వార్తలు చదువుతున్నప్పుడో, మధ్య మధ్యలోనో అను కోకుండానే పేపర్ చదివే వాళ్ళ దృష్టి ఆ ప్రకటన మీద వద్దన్నా పడుతుంది. అలా ఆ ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడుతుంది. బంగారం కొనాలనుకున్న వాళ్ళు కనిపించిన ఆ ప్రకటన చదివి ఆ షాప్ ఎక్కడ ఉందో అడ్రస్ చూసి తెలుసుకుని తిన్నగా అక్కడికే వెళ్లి బంగారం కొంటారన్న మాట!" చెప్పేడు రత్నాకర్ మరింత వివరంగా.

బంగార్రాజు శ్రద్ధగా వింటున్నాడు బావ మరిది మాటలు.

"నువ్వు కూడా చిన్న ప్రకటనే యిచ్చి ఉంటే కొందరైనా ఆ ప్రకటన చదివే వారు. అక్కడ కొట్టింది బావా అసలు దెబ్బ. నువ్వు ముందే నన్ను అడిగి ఉంటే ఫుల్ పేజీ ప్రకటన అసలు యివ్వవద్దనే చెప్పేవాడిని!" చెప్పేడు రత్నాకర్.

తను చేసిన తప్పేమిటో యిప్పుడు పూర్తిగా అర్థమయింది బంగార్రాజుకి. ఆ తరువాత మరెన్నడూ బంగార్రాజు ఫుల్‌పేజీ ప్రకటన యివ్వలేదని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా!

ఆ తరువాత బావమరిది సలహా, సంప్ర దింపులతో తన వ్యాపారాన్ని మూడు ఉంగ రాలూ, ఆరు వడ్డాణాలుగా అభివృద్ధి చేసు కున్నాడు కొంగు బంగార్రాజు.

# లాజిక్‌గాళ్ళు













కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం**
కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-**
ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం**
**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.



ఈ నెల పురస్కార గ్రహీత -బొమ్మన్

# డ్రోన్లు బాబోయ్ ... డ్రోన్లు!!



# 'క్రోక్విల్' కథాకమామిషు

ఏ వ్యవస్థకైనా ఓ బ్రాండ్ ఇమేజ్ అన్నది అంత సులభంగా రాదు. కొన్నేళ్ళ జనబాహుళ్య ఆశీర్వాదంతోనే అది సమకూరుతుంది. బ్రాండ్ ఇమేజ్ వల్ల కలిగే లాభాలు అన్నీ ఇన్నీ అని చెప్పలేము.

అసలు ఈ 'క్రోక్విల్' అనే పదాన్ని తెలుగు కార్టూనిస్టులకోసం దత్తత తీసుకురాడం వెనుక ఆసక్తికరమైన ఓ బుల్లి చరిత్ర వుంది.

అప్పట్లో, లండన్లో కొందరు కార్టూనిస్టులు కలిసి 'పెన్ పెన్సిల్ క్లబ్ ' అనే చిన్న ఫ్రెటెర్నిటీనిగా మారి, ప్రతి శనివారం సాయంత్రంపూట, పిక్కడిల్లీ రెస్టారెంట్లో కలిసేవారు. అలాంటి ఓ సమావేశంలో ఒకసారి నేను పాల్గొనే అదృష్టం కలిగి, తిరిగొచ్చాక, అలాంటి పనే ఇక్కడ మనమెందుకు చెయ్యకూడదూ అనే వెర్రి అలోచన కలిగింది. అది స్లోగా ముదిరి, మన కార్టూనిస్టులందరం ఓ ఫ్రెటెర్నిటీగా ఏర్పడితే బావుంటుందన్న దురాశతో, దాని విషయం అందరితో చర్చించి చేద్దామనిపించి, ఖమ్మం కార్టూనిస్టుల సమావేశం నిర్వహించాం. ఆ సమావేశంలో, నేననుకున్న విషయం చెప్పి, మనలో మనకి పెద్దగా ఏ రాజకీయాలు లేవు గనక, లండన్ వాళ్ళ మాదిరిగానే ఓ కార్టూనిస్టుల క్లబ్ ప్రారంభించుకుందాం అన్నా.

అక్కడ హాజరైన 68 మంది కార్టూనిస్టులూ ముక్తకంఠంతో 'భేషుగ్గావుంది...అలాగే కానీండి!' అన్నారు. అప్పటికింకా 'క్రోక్విల్' అనేది పుట్టలేదు. కాబట్టి, ఆ క్లబ్‌కి ఏ పేరు పెడదాం అని అందర్నీ అడిగితే... మీరే ఓ మంచిపేరు ఆలోచించి పెట్టండన్నారు.

ఆ తర్వాత కొద్దిరోజులకి, నేను మద్రాస్ వెళ్ళినప్పుడు బాపూగారితో కలిసి వుండగా, అక్కడికి ప్రముఖ కవి శ్రీఆరుద్రగారు ఏదో పనిమీద అక్కడికి వచ్చారు. అదే మంచి అవకాశ మనుకొని, మా కార్టూనిస్టుల క్లబ్ కోసం ఓ మంచి పేరు సూచించమన్నాను. లండన్ వాళ్ళ 'పెన్ పెన్సిల్ క్లబ్' గురించి కూడా చెప్పినప్పుడు, వాళ్ళలాగే మీరు కూడా 'ఇండియన్ ఇంక్ క్లబ్' అని పెట్టుకోండీ...సరిపోతుంది...అన్నారు.

దానికి బాపుగారు బొత్తిగా, అలా ఓ ఇంకు పేరు మనకెందుకూ... మనం వాడే క్రోక్విల్ నిబ్బు పేరు... అదే క్రోక్విల్ క్లబ్ అని పెట్టండి... అన్నారు . కానీ నాకు పూర్తి సంతృప్తికరంగా అనిపించలేదు. అది అందరూ సరిగా పలకలేకపోగా, ప్రతి ఒక్కరికీ దాని అర్థం వివరించలేక మా ఓపిక చచ్చిపోతుందన్నాను.

దానికి ఆరుద్రగారు స్పందిస్తూ, ఒకప్పుడు మీ కార్టూన్ అనేది కొత్త మాటే గదా! ఇప్పుడది తెలుగైపోయిందికదా! అలా నలిగితే ఏదయినా తెలుగవుతుంది. ఓపికచేసుకొని బాపు చెప్పిన క్రోక్విల్ అనే దాన్ని బాగా నలగ్గొట్టండి. ఆ ఓపికలేకపోతే, అసలు దీన్లో దిక్కండి. అనేశారు.

వెంఠనే నా నెత్తిమీద ఓ పెద్ద బల్బు వెలిగి... ఐతే'క్రోక్విల్ క్లబ్' అనేపేరు ఖాయం చేసేద్దాం సార్... బాపూగారూ! మీరే దానికో ఎంబ్లం డిజైన్ చేసి పెట్టరూ...ప్లీజ్! అనడిగా.

అంతే! ఆ సాయంత్రానికల్లా మూడు డిజైన్లు చూపించారు. వాటిలో, రెండు రెక్కల్తో పై పైకి దూసుకుపోయే క్రోక్విల్ నిబ్బు డిజైన్ బాగా నచ్చి దాన్నే ఖాయం అనుకున్నాం. ఆ మర్నాడు ఆరుద్రగారు చూసి– 'శుభం భూయాత్... దిగ్విజయోస్తు' అని దీవించారాయన.

ఆ తర్వాత దానిమీద ఆమోద ముద్రవేసినవారు– ప్రముఖ కార్టూనిస్టు జయదేవ్. అదీ, అలా పుట్టింది మన క్రోక్విల్ క్లబ్. ఆ తర్వాత, కొన్ని దశాబ్దాలబాటు నేను ఆరుద్రగారి సూచన పాటిస్తూ, మీటింగులు పెట్టి.. పోటీలు పెట్టి...పత్రికలు పెట్టి.. చివరికి ఆ పెద్దాయన అన్నట్టే, ఇవాళ అది ఓ సుపరిచిత తెలుగు పదమై కూర్చుంది.

అది క్రోక్విల్ చరిత్ర..

ఈ చరిత్రలో మరో మలుపు ఇప్పుడు తిరగబోతోంది ... ఆ తిరగమోతలతో వచ్చే నెల నుంచి ఫ్రీలాన్స్ క్రోకిల్ ఎకాడమీ పాత కొత్తల ముచ్చట్లు హాస్యానందంలో పంచుకుందాం!

–శంకు

# పెళ్లి గోల!



కోరాడ అప్పలరాజు,
9550234204

**"కనకం..! అమ్మాయి ఏమి చేస్తుంది?... త్వరగా రెడీ అవమని చెప్పు!... మొన్న మనం అనుకున్న పెళ్లి వాళ్ళు ఈ రోజు వస్తున్నారట!" భార్యతో చెప్పాడు రాజేష్.**

**రాజేష్ ఒక చేతిలో గరిటె, మరో చేతిలో సెల్ పట్టుకుని కిచెన్లో వున్నాడు... వంట చేస్తూ**

"మీకెవరు చెప్పారు...? అడిగింది కనకం.

"ఇంకెవరూ మన పంతులు పరంధామయ్య" బదులిచ్చాడతను.

"ఇంతకీ మన కండిషన్స్ అన్నీ చెప్పారా?" గద్దించి అడిగింది.

"అబ్బా! అవన్నీ తరువాత చూసుకుందాం ముందు పెళ్లి వాళ్ళని రానివ్వు" లోగొంతుకతో అన్నాడు.

"ఏంటి! ఈ మధ్య నోరులెగుస్తుంది ఏంటి కథ?" అడిగిందామె.

"అబ్బా! ఇప్పుడు నేనేం అన్నానని నువ్వు ఎలా అంటే అలా నడుచుకుంటానని నీకు తెలుసుగా! త్వరగా ఆ పనులు చూడండి." అన్నాడు.

"అమ్మా శ్రీజా!... నిన్ను చూసుకోవడానికి పెళ్ళివాళ్ళు వస్తున్నారట త్వరగా రెడీ అవ్వు!" బెడ్రూమ్లో సెల్తో ఊసులాడుతున్న కూతురితో చెప్పింది కనకం.

ఆ మాట చెవిని పడేసరికి ఆనందంతో ఎగిరి గంతేసింది శ్రీజ.

"అమ్మా నువ్వు చెబుతున్నది నిజమా!" అంటూ...

"అవును! మీ నాన్న గారు ఇప్పుడే ఫోన్ చేశారు. వాళ్ళు కాసేపట్లో వస్తున్నారట.." చెప్పింది కనకం.

"ఓహ్! సూపర్ న్యూస్ చెప్పావమ్మా! ఐదే ఐదు నిముషాల్లో రెడీ అయి వచ్చేస్తాను!" అంటూ బాత్రూమ్లోకి దూరింది శ్రీజ.

"కళ్యాణం వచ్చినా కక్కొచ్చినా ఆగదు తల్లీ! నీ పెళ్లి ఎప్పుడు జరగాలని రాసిపెట్టి ఉంటే అప్పుడే జరుగుతుంది." అంది కనకం.

"సరే! నేను రెడీ అయ్యి వచ్చేస్తా నువ్వు మిగతా ఏర్పాట్లు చూడు!" అంది బాత్రూంలో స్నానం చేస్తూనే.

'ఏంటో ఇది!..వరద బాధితులు ఆహార పొట్లాల కోసం ఎదురు చూసినట్లు పెళ్లి కోసం తెగ ఎదురు చూస్తుంది. దీని కల ఎప్పటికి నెరవేరుతుందో ఏమో..!?' మనసులో అనుకుందామె.

"కనకం! కనకం!! వాళ్ళు వచ్చేసారు... అంతా సిద్ధమేనా?" ఆతృతగా అడిగాడు రాజేష్.

"ఇంతకీ... ఆ వచ్చేవాళ్ళు ఆ వందేకరాల భూమున్న భూస్వాముల సంబంధమేనా!?" తన అనుమానాన్ని వెలిబుచ్చింది కనకం.

"అవును వాళ్లే!" అన్నాడతను.

"మన కండిషన్స్కి ఒప్పుకోకపోతే నేను తగ్గేదేలే!!" అంది పుష్పాలో బన్నీలా.

'అబ్బా!... కండిషన్స్ గోల మళ్ళీ మొదలయ్యిందిరా బాబు!' అనుకున్నాడు మనసులో.

"అమ్మా! ఏంటమ్మా నాన్నతో కండిషన్స్ అంటున్నావ్?" అడిగింది శ్రీజ.

"ఏమి లేదులే... వాళ్ళకి మన కండిషన్స్ చెప్పాలంటున్నాను.. లేదంటే నీకూ నాలాగే అన్యాయం జరుగుతుంది..." చెప్పింది కనకం.

"అన్యాయమా! నీకు జరిగిందా!?ఎప్పుడు?ఎలా?" ప్రశ్నల వర్షం కురిపించాడు రాజేష్.

"ఇంటి పనీ...వంట పనీ...వచ్చా అని అడగకుండా మిమ్మల్ని పెళ్లాడాను కదా!..." కొద్ది రోజులు నేనే బాధపడి అన్నీ పనులు చెయ్యాల్సి వచ్చింది." తన అక్కసును వెళ్లగక్కింది కనకం.


"ఓయబ్బో! ఏదో ఇప్పుడు కూడా నువ్వే అన్ని పనులు చేస్తున్నట్లు! ఇంటిపని వంట పని... పెంట పని అన్నీ నేనేగా చేస్తున్నాను." అన్నాడతను.

"ఏమన్నారు!?" గద్దించి అడిగింది కనకం.

"ఏమీలేదు...ఏమీ లేదు!" అంటూ మిన్నకుండిపోయాడు రాజేష్.

✦ ✦ ✦

"అమ్మగారు!... మన ఇంటి ముందు ఏదో



కారు ఆగింది!" చెప్పింది పని పిల్ల.

"రండి!..." అంటూ ఆప్యాయంగా పల కరించారు దంపతులిద్దరూ.

అబ్బాయి దొర జాంపండులా ఉన్నాడు. ఆరడుగుల ఎత్తు! ఎత్తుకు తగ్గ బరువు.

"అబ్బాయి పేరేంటండి?" అడిగింది కనకం..

"తేజ!" చెప్పింది పెళ్లి కొడుకు తల్లి.

"శ్రీజ వెడ్స్ తేజ!" బావుంది అన్నాడు రాజేష్.

గుర్రుగా చూసింది కనకం."

రైమింగ్ బావుందని..."
ఏదో సర్దిచెప్పబోయాడు.

"అబ్బాయికి ఇంటి పనీ, వంట పనీ వచ్చా!?"

క్లాస్‌లో స్టూడెంట్‌ని టీచర్ అడిగినట్లు అడిగింది కనకం.

'పెంట పని కూడా...' మనసులో అను కున్నాడు రాజేష్!

"ఇంకా నేర్చుకోలేదు నేర్పుతాను!" నెమ్మదిగా అన్నాడు పెళ్లి కొడుకు తండ్రి.

"మా పిల్లని పువ్వుల్లో పెట్టి చూసుకోవాలి!" చెప్పింది కనకం.

"రోజూ పువ్వుల్లో అంటే కష్టం అప్పుడ ప్పుడూ పళ్ళు కాయల్లో కూడా పెట్టి చూసు కుంటాం!" బదులిచ్చాడు పెళ్లి కొడుకు పెద నాన్న.


"అంతేనా!... ఇంకా ఏమైనా కండిషన్స్ ఉన్నాయా!?" ఆరా తీస్తున్నట్లు అడిగాడు పెళ్లి కొడుకు తండ్రి.

"సినిమా ఇప్పుడే కదా మొదలైంది. ఇంకా చాలా ఉంది ఆగండి!" అన్నాడు భార్య వంక చూస్తూ రాజేష్.

"నేను మాట్లాడుతున్నాను కదా!" అంది కనకం గుర్రుగా చూస్తూ.

"అవునవును ... కానీ... కానీ.." అన్నాడు రాజేష్.

"అబ్బాయికి ఆరంకెల జీతం ఉండాలి... మా పిల్లకి కనీసం కేజీ బంగారం అయినా కొనాలి. నాలుగు చక్రాల వాహనం ఉండాలి. త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ఉండాలి. ఇద్దరూ సెపరేట్‌గా కలుసుండాలి!" చెప్పడం ఆపి



అందరి వైపు చూసింది కనకం.

"బావున్నాయి మీ కండిషన్స్" అన్నాడు పంతులు పరంధామయ్య...

ఈ సంబంధం అయినా కుదిరితే కాస్త సంభా వన అయినా ముడుతుందనే ఆశతో...

కండిషన్స్ విని అన్ కండిషనల్ స్టేజీలోకి వెళ్ళి పోయింది పెళ్లి కూతురు తల్లి.

"చివరి రెండు కండిషన్స్ బావున్నాయి కానీ మిగిలినవే మింగుడు పడ్డం లేదు..." చెప్పాడు పెళ్లి కొడుకు పెదనాన్న.

"అదేంటి! వేల ఎకరాల భూస్వాములు కదా! ఆ మాత్రం చూసుకోలేరా?" అడిగింది కనకం.

"అదంతా తాతలనాటి వైభవం అట!..." నోట్లోని మాట బైటకు అనేశాడు పంతులు పరంధామయ్య.

"ఇంతకీ పెళ్లి కూతురు ఏమి చేస్తుంది?" అడిగింది పెళ్ళి కూతురు పెద్దమ్మ.

"అబ్బాయి మూడు పూటలా వండి పెడితే తిని పెడుతుంది... సంసారం చేస్తే పిల్లల్ని కనిపెడుతుంది." చెప్పింది కనకం.

"సంతోషం బావుంది...బావుంది!"ఇంతకీ మీరేమంటారు బావగారు?" అడిగాడు పెళ్ళి కూతురు తండ్రిని పెళ్లి కొడుకు తండ్రి.

"మా ఆవిడ చెప్పిన మాటలకు... 'ఊ' అంటాను" చెప్పాడు రాజేష్.


"అది మిమ్మల్ని చూస్తుంటేనే అర్థం అవు తుంది!" అన్నారు వెనుకనుంచి ఎవరో.

"కనకం ఇలా రా!" అని పిలిచాడు గార్డెన్ లోకి వెళుతూ రాజేష్!

## ఈ నెల ప్రోత్సాహక బహుమతి -రూ.1000/-లు

మంచి కార్టూన్లు వేసే కార్టూనిస్టులను ప్రోత్సహకంగా **ప్రముఖ కార్టూనిస్టు శ్రీ ఏవీఎమ్ గారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి** **రూ.1000/-లు బహుమతిగా** ఇస్తున్నారు.






"అబ్బా! ఏంటో చెప్పండి! చనువు ఇస్తే చంకనెక్కుతారు మీరు.." అంది కనకం.

"ఈ సంబంధం అన్ని విధాలా బావుంది. ఒకే చేద్దాం!" చెప్పాడతను..

"అవునమ్మా నాకూ ఓకే!"అంది శ్రీజ.

"మీ ఇద్దరికీ తొందరెక్కువ. పెళ్లి అంటే నూరేళ్ల పంట. అన్నీ చూసుకోవద్దు!" దీర్ఘం తీసింది కనకం.

"ఆ బిజినెస్‌మెన్ సంబంధం కూడా చూసి అప్పుడు ఏదో ఒకటి ఫైనల్ చేద్దాం...ఇప్పటికి వీళ్ళకి ఏదో ఒకటి చెప్పి పంపించేద్దాం!" అంటూ అక్కడ నుంచి వచ్చేసింది కనకం.

"ఏంటమ్మా!ఏమి నిర్ణయించుకున్నారు? మా సంబంధం ఒకేనా?" అడిగారు పెళ్ళి కొడుకి బంధువుల్లో ఒకరు.

"మీకు ఏ విషయం ఫోన్ చేసి చెప్తాం!..." అంది కనకం.

"సరే వెళ్ళొస్తాం!" అంటూ అక్కడ నుంచి కదిలారు వాళ్ళు.

✦✦✦

"అమ్మా శ్రీజా! పెళ్ళికొడుకు నిన్ను ఆన్లైన్లో చూస్తాడట!"చెప్పింది కనకం.

'జరగని దానికి... ఎక్కడ్నుంచి చూస్తే ఏముందిలే' మనసులో అనుకుని–

"సరే అమ్మా!..." అంది వయ్యారాలు పోతూ."

"సంసారం కూడా ఆన్లైన్లో చేస్తాడా?" మనసులో అనుకోబోయి బయటకు అనేశాడు రాజేష్.

"మీకు ఈ మధ్య నోరు పెగులుతుంది." కోపంగా చూసిందామె.

"సవాలక్ష కండిషన్స్ పెట్టి వచ్చిన వాళ్ళని ఊదర గొట్టడం నీకలవాటేగా!" అన్నాడు నెమ్మదిగా రాజేష్.

"ఏంటి! నోట్లోనే గొణుక్కుంటున్నారు?" కొరకొరా చూసిందామె.

"ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలి... ఇప్పటికి తొంభై తొమ్మిది సంబంధాలు చూసాం... ఈ సంబంధం అయినా ఒకే చెయ్యి! అమ్మాయి వంటిమీదకి ముప్పై ఏళ్ళొచ్చాయి!" కాస్త ధైర్యం తెచ్చుకుని అన్నాడు రాజేష్.


"అవునుమ్మా! ఏదో ఒకటి ఓకే చేసేద్దాం!" అంది శ్రీజ త్వరగా హానీమూన్‌కి వెళ్లొచ్చనే ఆశతో.

"అబ్బా! నన్ను మీరు తప్పుగా అర్థం చేసు కుంటున్నారు. నా సెలక్షన్ అంతా నీ బాగు కోసమేనే పిచ్చి పిల్లా!" అంది కనకం.

ఇంతలో తెల్లని కారు ఇంటిముందుకు వచ్చి ఆగింది.






దానిలోంచి ఒక వృద్ధ జంట దిగింది.

ముగ్గుబుట్టలాంటి జుట్టుతో.. ఊతకర్ర పట్టుకుని ఉంది ముసలామె.

ఆమె వెనుకనే దిగాడు ఒక ముసలాయన

"మీరూ?..." అని అడిగింది ఎదురు వెళ్ళి కనకం.

"పెళ్లి కొడుకు నానమ్మ తాతయ్యలం!" అంది బోసి నోరుతో నవ్వుతూ.

"రండి! రండి!!" అంటూ లోపలకి ఆహ్వానించారు కనకం రాజేష్ దంపతులు.

"మీ అబ్బాయి...కోడలు మీ మనవడు రాలేదా?" అడిగాడు ఉండబట్టలేక రాజేష్.

"వాళ్లకు అంత తీరికెక్కడిది? అందుకేగా మమ్మల్ని పంపించారు!..."బోసి నోరుతో నవ్వుతూ అన్నాడు ముసలాయన.

"ఆన్లైన్లో చూస్తారట." అంది ముసలామె.

"చాలా సంతోషం! ఇప్పుడు ట్రెండ్ అదే నడుస్తోంది మరి." అంది కనకం.

"ఇంతకీ అమ్మాయి ఏది?..." అడిగింది ముగ్గు బుట్ట తలతో ముసలామె.

"అమ్మా శ్రీజా!" అని పిలిచేసరికి...

"ఆఁ!... వస్తున్నా అమ్మా!..." అంటూ వచ్చింది శ్రీజ.

చినిగిన జీన్స్ పై పలుచని టాప్ వేసుకుని మోడ్రన్ పిల్లకి మాస్టర్ ఫీసులా ఉంది శ్రీజ.

"ఏమ్మా!... నిండుగా చీర కట్టుకోలేక పోయావా?... ఏంటా అవతారం?" అడిగిందామె.

"అమ్మా!" అని కనకం వైపు చూసింది శ్రీజ.

"అయ్యో! బామ్మ గారు నేనే చీర వద్దన్నాను. మీ మనవడు పక్కా సాఫ్ట్‌వేర్ కదా! మోడ్రన్‌గా ఉంటే బావుంటుందని నేనే అలా రెడీ అవమని చెప్పాను!..." బామ్మతో చెప్పిందామె.

"లేదు! మా వాడు అమెరికాలో ఉన్నా ఆంధ్రా సంస్కృతి అంటే ఇష్టం!..." చెప్పాడు వాళ్ల తాతయ్య.

"అమ్మాయ్! నీకు వంటా వార్పు వచ్చా?" అడిగింది ముసలామె.

"రావు! బామ్మగారు... నేర్చుకుంటాను!" అంది శ్రీజ వినయంగా.


"అంత ఖర్మ తనకేం పట్టలేదు ఆ పనులన్నీ మీ మనవడినే నేర్చుకోమని చెప్పండి... ఇప్పుడు రోజులు మారాయి..." అంది కోపంగా కనకం.

"ఆడపిల్ల మెట్టినింటికి వెళ్ళాక వంటా వార్పు రాకపోతే ఎలా అమ్మా!" అంది ముసలమ్మ.

"ఏం అవసరం లేదు! ఈ రోజుల్లో మగ



## ఏడు వారాల నవ్వులు




వాళ్ళు వండి పెడితే ఆడవాళ్లు తినిపెడుతున్నారు. ఇంకా పాత చింతకాయ రోజుల్లా లేదు ఇప్పటి పరిస్థితి" అంది కనకం.

'అబ్బా! ఈ పెళ్లి కూడా 'తుస్సు' మనేలా ఉంది ఎలా రా దేవుడా!' అంటూ మనసులో మధనపడ్డాడు రాజేష్.

"అమ్మా! అన్ని పనులూ నెమ్మదిగా నేర్చుకుంటాను అని చెప్పు!' 'వాళ్ళమ్మ తో చెప్పింది శ్రీజ.

"నీకేం తెలీదు ఊర్కోవే! మొదట్లో 'ఊ' కొడితే ఇక నీ పని అంతే!..." వేదాంతం ఒలకబోసింది కనకం.

"సరే వెళ్లోస్తాం!" అంటూ బయల్దేరారు వృద్ధ ద్వయం.

✦✦✦

ఓ సంవత్సరం గడిచింది..

"ఏవండీ..! మన పాప రూంలో లేదు... ఎక్కడకు వెళ్లిందో మీకేమైనా చెప్పిందా?" అడిగింది కనకం.

"ఇంత తెల్లవారే ఎక్కడకు వెళ్తుంది?... వాష్ రూంకి వెళ్లిందేమో!" అన్నాడు రాజేష్.

"లేదండి! అన్ని రూముల్లో చూసాను..." అంటూ మరలా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళింది కనకం.

ఆమె వెనుకనే వెళ్ళాడు రాజేష్.

"ఎక్కడికి వెళ్ళిఉంటుంది!?..." ఆందోళన పడ్డాడు రాజేష్.

"అదిగో అక్కడ చూడండి! డ్రెస్సింగ్ టేబుల్ పైన ఏదో లెటర్ ఉంది!..." అంటూ వెళ్లి తీసింది కనకం.

"ఏది?!" అంటూ తీసుకుని చదవడం ప్రారంభించాడు రాజేష్.

'ప్రియమైన అమ్మా, నాన్నలకు రాయునది ఏమనగా... నా గురించి మీరు టెన్షన్ పడకండి. మీరు సవాలక్ష కండీషన్లు పెట్టి వచ్చిన ప్రతి సంబంధాన్ని వెళ్లగొడుతున్నారు. నాకు వయసు పెరిగిపోతోంది... ఏ వయసులో జరగవలసిన ముచ్చట ఆ వయసులో జరగాలి అంటారు. ఇక వచ్చే అల్లుడికి వంద ఎకరాలు భూమి, కేజీల కొద్దీ బంగారం, కార్లు, బంగళాలు... వుండాలని మీ అభిప్రాయం. అవన్నీ వుంటే నన్నెందుకు చేసుకుంటాడు? ఏ సమంతానో, ఏ రష్మికానో చేసుకుంటాడు. అందుకని నేను ఒక నిర్ణయానికి వచ్చాను... బి టెక్ చదివి ఉద్యోగం రాకపోవడం వలన సొంతంగా కారు గేరేజ్ పెట్టి నడుపుకుంటున్న... విశాల హృదయమున్న విశాల్‌ని పెళ్లి చేసుకోవడానికి అన్నవరం వెళ్తున్నాను.. మీరేం కంగారు పడొద్దు. మీ ఆశీర్వాదం కోసం వస్తాను. మనస్పూర్తిగా ఆశీర్వదించండి... ఉంటాను!

ప్రేమతో... మీ శ్రీజ.

మంచి పనే చేసింది నా కూతురు అని మనసులో మురిసిపోయాడు రాజేష్.

రాజేష్ అంగీకారంతోనే శ్రీజ ఇష్టపడిన వ్యక్తితో వెళ్లిపోయిందని కనకానికి ఎప్పటికీ తెలియలేదు మరి..!

నా సహధర్మచారిణి
శ్రీమతి శ్రీదుర్గకి,
మేనల్లుడు
చి॥ ఝాన్సవ్ నందన్‌కి
జన్మదిన శుభాకాంక్షలు
–బాలాజి



advt




## అతను తాగినా వాళ్ళావిడేవనదు

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

ముగ్గురు స్నేహితులూ బార్‌లో కలిసారు. ఎవరికి కావాల్సింది వారు ఆర్డర్ చేసుకున్నారు. ఇంతలో గిరి, శేఖరం వైపు చూస్తూ-

" అరుకులో ఇదే మంచి బారు, ఎంత చక్కగా మెయింటైన్ చేస్తున్నారనీ, అసలు ఒక్క ఈగ కానీ దోమ కానీ ఉండదు."

"అవును నిజమే! పట్నంలో కూడా ఇలాంటి బారుండదని నా నమ్మకం." చెప్పాడు శేఖరం.

ఇంతలో గిరి వాచీ చూసుకుంటూ- "వామ్మో! అపుడే ఎనిమిది అయిపోయింది. త్వరగా తాగేసి పోతాను. లేదంటే మా ఆవిడ నా మీద తాటకిలా పడి, పూతనలా నన్ను పరిగెత్తించి ఫుట్‌బాల్ ఆడుతుంది." చెప్పాడు భయంగా.

అతని మాటలు విన్న శేఖరం- "నిజమే! మా ఆవిడ కూడా ఆలస్యంగా వెళితే ఒప్పుకోదు. పొరబాట్న కొద్దో, గొప్పో ఎక్కువ తాగి వెళితే నా వీపు సాపు చేస్తుంది!" అన్నాడు తన ముందున్న మందుని గట గటా తాగేస్తూ.

వారిద్దరి కంగారు చూసిన బాబూరావ్... వారి వంక కాస్త చులకనగా చూసాడు. తర్వాత ఇంకా నిదానంగా తాగి గ్లాస్ టేబుల్ మీద పెట్టాడు.

అది చూసిన శేఖరం కాస్త ఈర్ష్యగా- "నువ్వు అదృష్టవంతుడివిరా బాబూరావ్! నువ్వు తాగెళ్ళినా, ఆలస్యంగా వెళ్ళినా, నిన్ను మీ ఆవిడ ఏవీ అనదు. ఆవిడకి దణ్ణం పెట్టాలి!"

"నిజమే! ఈ కాలంలో కూడా భర్త ఇంటికి వీడిలా ఆలస్యంగా వెళ్ళడం, అదీ మనలా కాకుండా కాస్త ఎక్కువ తాగి వెళ్ళినా ఆ మహాతల్లి ఒక్క మాట కూడా అనకపోవడం ఎంత గొప్ప విషయం... నేను కొన్నిమార్లు వీడ్ని దింపడానికి గాను వాళ్ళింటికి వెళితే, ఆవిడే ఎదురొచ్చి..."తాగితే తాగారు కానీ రండి! పెరట్లో నీళ్ళు, సబ్బు అన్నీ సిద్ధంగా పెట్టాను." అంటూ స్నానానికి ప్రేమగా తీసుకువెళ్ళేది." వంత పాడాడు గిరి

వాళ్ళ మాటలు విన్న బాబూరావ్, ఎందుకో కాస్త అసహనంగా మొహం పెట్టి- "మరీ మా ఆవిడని అంత పొగడ్డం అవసరమా?" అన్నాడు ఆవదం మొహంతో.

"భలేవాడివేరా బాబూ! మా ఆవిడ మందు వాసన వస్తే చాలు, ముందూ వెనకా చూడకుండా చేయి చేసుకుంటుంది!" చెప్పాడు శేఖరం.

"మా ఆవిడా అంతే! కాస్త ఆలస్యమైతే నన్ను నానా రకాల తిట్లూ తిడుతుంది. కనుక మీ ఆవిడ..." అని గిరి ఏదో అనేంతలో...

"స్టాపిట్! మా ఆవిడని నా ముందు అంతలా పొగడొద్దు... నేను తట్టుకోలేను!" ఆవేశంగా చెప్పాడు బాబూరావ్.

"ఆవిడని పొగడ్డంలో తప్పేం ఉంది? ఇది నువ్వేగా చెప్పింది... అలాంటి మనిషిని మేం ఇలా నాలుగు పొగడ్తలు పొగిడితే నీకు పొడుచుకొచ్చిందా?" అన్నాడు గిరి.

"అసలు విషయం తెలియక అలా అంటున్నావ్. నేనిన్నాళ్ళూ గొప్పకి పోయి మీకు అలా చెప్పాను. కానీ నిజం తెలిస్తే మీ భార్యలే మంచి వాళ్ళంటారు." అని పైకి చూస్తూ ఫ్లాష్‌బ్యాక్ చెప్పి, చొక్కాతో కళ్ళు తుడుచుకున్నాడు.

"అది విని "అవున్రా మా ఆడాళ్ళే నయం!"" అని వాళ్ళూ కళ్ళు తుడుచుకున్నారు.

"ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! బాబూరావ్ వాళ్ళావిడ గురించి, స్నేహితులకి ఏ నిజం చెప్పుంటాడు. కనీసం నువ్వు దగ్గర దగ్గరగా చెప్పినా నీ జీతం పెంచేస్తాను." చెప్పాడు తర్కారావ్.

"స్నానానికని తీసుకెళ్ళి... చావగొట్టి చెవులు మూస్తుందేమో!" చెప్పాడు గుసగుసగా.

"కాదు... తమరి బొంద! వాళ్ళావిడ గయ్యాళితనానికి జడిసి పనిమనుషులు ముందుకు రావడంలేదు. దాంతో అంట్లు తోమమని భర్తకి ఆర్డర్ వేసింది. దాంతో అతను ఇంటికెళ్ళాక, పెరట్లో వేసిన అంట్లన్నీ శుభ్రంగా తోమాలి. అయితే, అలా బయట తోమడానికి చాలా చలి వేస్తోందని, స్వెట్టర్‌తో పాటు కొంచెం మందు తాగితే తప్ప ఆ ఎముకలు కొరికే చలికి తట్టుకుని అంట్లుతోమలేనని కాళ్ళా వేళ్ళాపడి ప్రాధేయపడ్డాడు. దాంతో ఆమె సరే తగలడమంది. ఆ నీళ్ళు,సబ్బు అతని స్నానానికి కాదని, చేతులు పుళ్ళయ్యేలా అంట్లు తోమడానికనే నిజం వాళ్ళ స్నేహితులకి చెప్పాడు. దాంతో వాళ్ళూ కళ్ళనీళ్ళు పెట్టుకుని వాళ్ళ భార్యలే నయం అనుకున్నారు. మఅదీ అసలు సంగతి.నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్దం చేసుకోరు కదా" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావ్.







ప్రముఖ కార్టూనిస్టు

# గోపాలకృష్ణ ఫన్ ప్రశ్నలకు-
# సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

*Cartoons: Nagisetty*

✦ ప్రేమించి పెళ్ళి చేస్కుని... కొద్ది రోజుల్లోనే విడాకులు కోరుకుంటున్నారెందుకు?

**పెళ్ళి తర్వాత కూడా ప్రేమించే 'సౌకర్యాలు' వచ్చాక... విడాకుల కోసం వెంపర్లాడటం లేదని వినికిడి!**





✦ ప్రేమించిన అమ్మాయితోపాటు పెద్దలు చూసిన అమ్మాయి నచ్చింది... నన్నేం చేయమంటారు?

**పెద్దలు చూసిన అమ్మాయి కన్ఫ్యూజన్ కూడా ఇదేనేమో... ఓసారి కనుక్కోండి...బెటర్!**



✦ కాళ్ళు విరక్కుండా గోడలు దూకాలంటే ఏం చేయమంటారు?

**ప్రాక్టీస్ చేయండి!**



✦ నవరసాల్లో ఏ రసం ఇష్టం?

**ఏమో... నాకేం తెల్సు... మీకే రసమిష్టమో...! నాకైతే మా ఆవిడ పెట్టే రసమే ఇష్టం!**


✦ భార్య జేబు చూస్తుందంటారు... తల్లి కడుపు చూస్తుంది అంటారు... మరి ప్రియురాలు?




**కొందరు అనేవన్నీ అని, 'అంటారు' అంటారు! ఎవరంటారో చెప్పరు... అలాంటి వాళ్ళతో భలే చిక్కండి బాబూ!**

✦ మనలోనే దేవుడున్నప్పుడు... గుడికి వెళ్ళడం ఎందుకు?


**'మన'లోనే కాదు... అందరిలో ఉన్నాడని తెల్సుకోవడానికి!**





✦ బట్టబుర్ర... ఆడవాళ్ళకు రాదెందుకు?

**వాళ్ళ బుర్ర తినగలిగేవాడెవడూ సృష్టిలో లేనందువల్ల!**



✦ హెయిర్ కటింగ్ సెలూన్ వాళ్ళు మీతో యాడ్ చేయిస్తారట... ఏం తీసుకుంటారు?

**కటింగ్ చేసిన హెయిర్... కాంట్రాక్ట్!**

✦ మనిషి రోజురోజుకీ మానవత్వం మరచి... మనీమైండెడ్‌గా మారిపోతున్నాడెందుకు?
**మీ గురించి మీరు తెలుసుకున్న 'ఆత్మజ్ఞాని'లా ఉన్నారు... మీకు నేను ఏం చెప్పగలను?**



✦ షూటింగ్‌లో హాస్యరసం పోషిస్తారు..? మరి ఇంట్లో ఉన్నప్పుడు ఏ రసం పోషిస్తారు?
**'షూటింగ్'లో పోషించం... నటనలో పోషిస్తాం! ఇంట్లో ఉన్నప్పుడు పోషించం... జీవిస్తాం... నీరసం!!**





✦ ఆడాళ్ళు మీకు జోహార్లు అంటారు... మరిమగాళ్ళు...?
**ఒట్టి మాయగాళ్ళు!**

✦ స్త్రీలు... పురుషుల వస్త్రాధారణను అనుకరిస్తున్నారుగానీ పురుషులు స్త్రీల వస్త్రాలంకరణలను అనుకరించరెందుకు?
**మీరు అనుకరించండి... వాళ్ళకి నో అబ్జక్షన్... నాది గ్యారంటీ!**







✦ మనల్ని ప్రేమించిన అమ్మాయి గొప్పదా? మనం ప్రేమించిన అమ్మాయి గొప్పదా?
**పెళ్ళి ఊసెత్తని ఏ అమ్మాయైనా గొప్పదే!**


✦ ప్రేమించడం గొప్పా? ప్రేమించబడటం గొప్పా?
**కుదిరితే రెండూ గొప్పే... ట్రై చేయండి! ఆల్ ది బెస్ట్!!**




✦ ప్రియురాలు గొప్పదా? భార్య గొప్పదా?
**భార్యకాని ప్రియురాలు గొప్పది!**



✦ కార్టూన్ హాస్యానికి, నటన హాస్యానికి తేడా ఏంటి? ఏది గొప్పది?
**మీరు మరీ ఇన్ని 'గొప్ప'లు పోవటం ఏం 'గొప్ప' కాదు!**



✦ సినిమాలో హీరోయిన్ గొప్పదా? స్పెషల్ సాంగ్ చేసిన హీరోయిన్ గొప్పదా?
**మీయంత 'గొప్ప'వారికి... వారి 'గొప్ప'తనం చెప్పేంత 'గొప్ప'వాణ్ణి కాదండి బాబోయ్... నన్నొగ్గేయండి!!**



# ముక్కు పొడుంతో తిప్పలు



కందర్ప మూర్తి,
8374540331


**సుందరం గారు ఎలిమెంటరీ స్కూల్ టీచర్. ఏకైక పుత్రుడు కామేశాన్ని యం.ఫార్మా చదివిస్తే మహారాష్ట్ర పూణేలో ఒక పెద్ద ఫార్మా కంపెనీలో జాబ్ దొరికింది.**

**కొడుకు పూణేలో ఫ్లాట్ కొని సెటిలయాడు. కోడలు సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఒక మనువడు, మనుమరాలు కార్పోరేట్ స్కూల్లో చదువుకుంటున్నారు.**

ఊళ్లో ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా ఉన్న సుందరంగారు రిటైరైనందున భార్యతో కలిసి పూణే కొడుకు కామేశం దగ్గరకు మకాం మార్చేరు.

సుందరం మాస్టారికి వయసుతో పాటు చాదస్తం పెరిగింది. ఊళ్లో అయితే ఎప్పుడూ ఎవరో ఒకరు కాలక్షేపానికి ఉండేవారు. భార్యతో ఊరు కాని ఊరు భాష తెలియని ప్రదేశమైనందున విసుగ్గా ఉంటున్నారు.

కొడుకు, కోడలు, పిల్లలు ఉదయం టిఫిన్లు తిని ఎవరి డ్యూటీలకు వారు, మనవలు స్కూలుకి వెళ్ళిపోతారు.




సుందరంగారి భార్య సుభద్రమ్మ పూజా కార్యక్రమాల్లో నిమగ్నమవుతుంది.

సుందరం గారికి పుస్తకాలు, టీ.వీలో వచ్చే కార్యక్రమాలే ఆధారం. ఆయనకు పెద్దల నుంచి వచ్చిన పెద్ద అలవాటు నశ్యం పీల్చడం. ఆ అలవాటు వదులుకోలేక ముక్కు పొడుం అందుబాటులో లేక నానా యాతన పడుతున్నారు.

అటువంటి సమయంలో...

“ఏమిటోనోయ్! భీమశంకరం ! అసలైన మద్రాస్ అమ్మాళ్ నశ్యం పీల్చి సంవత్సరాలవుతోంది. సరైన నశ్యం దొరక్క... నశాళం మొద్దుబారి పోయింది. మా నాన్నగారున్నప్పుడు యన్నెస నశ్యం పెద్ద డబ్బా తెస్తే చిన్న డొక్కుల్లో వేసుకుంటే రోజులు గడిచిపోయేవి. నశ్యం డిబ్బా మూత తీస్తే చాలు... పొడుం ఘాటు ముక్కు పుటాల్లో దూరేది. ఇంక అరచేతిలో వేసుకుని వేళ్లతో ఒక పట్టు తీసి... ముక్కు రంధ్రాల్లో పీలిస్తే ‘అబ్బబ్బ’ ఆ ఆనందమే వేరోయ్! పొడుం ఘాటు నశాళానికి చేరితే రెండు తుమ్ములొస్తే చాలు... పంచతో తుడిచి చీదితే ఆ మజాయే మజా!

మా నాన్నగారి దగ్గర ఇత్తడి పొన్నుకాయ, దానికి చిన్న బిరడా ఉండేది.

మా నాన్నగారూ ఎలిమెంటరీ స్కూల్ టీచరే. ఆయన దగ్గర ఇత్తడి పొన్నుకాయ, దానికి చిన్న బిరడా ఉండేది. స్కూలుకు పోయేముందు పొన్నుకాయ నిండా పొడుం నింపుకుని వెళ్తే సాయంకాలానికి మళ్లా నింపాల్సి వచ్చేది. ఆయన ఎప్పుడూ పంచెలో మొలకి దోపుకునే వారు.

పాఠం చదివేటప్పుడు ఎవరైన విద్యార్థి తప్పు చెబితే దగ్గరకు పిలిచి ఇత్తడి పొన్నుకాయతో ఒక మొట్టికాయ నెత్తి మీద వేస్తే వాడి నశాళానికి ఘాటు చేరేది. వాడు ఐదు నిముషాల వరకు తల మీద చేత్తో రుద్దుకోవల్సిందే.

ఆయన స్కూల్ నుంచి ఇంటి కొచ్చేసరికి వేసుకున్న బనీను, కట్టుకున్న తెల్లని పంచె పిట్టలు రెట్టలు వేసినట్టు ముక్కు చీమిడి కలిసిన పొడుం మరకలు ఉండేవి. వాటిని ఉతకలేక మా అమ్మ ఎన్ని శాపనార్థాలు పెట్టేదో ఇప్పటికీ నా తలలో మెదులుతుంటాయి.

మా నాన్న మెడ్రాస్ యన్నెస్ నశ్యం పెద్ద డబ్బా తెచ్చి ఇంట్లో పెట్టి ఆయన ఇత్తడి పొడుంకాయలో నింపమని నాకు అప్పచెప్పేవారు. నింపేటప్పుడు పొడుం ఘాటుకి తుమ్ములు వస్తూండేవి. మెల్లిగా కొంచం కొంచం పీలుస్తు నాకూ ఆ నిషా నెత్తికెక్కింది.

మా తాతయ్య పౌరోహితం చేసేవారు. పూజలు వ్రతాలు కార్యక్రమాలు చేసేటప్పుడు మధ్యలో బ్రేకిచ్చి పంచె నడుం నుంచి చిన్న

పొడుం డబ్బా మూత తీసి చేతిలో ఒక పట్టు వేసి పీలిస్తే కాని... చురుకుతనం వచ్చేది కాదట... రెండు తుమ్ములు తుమ్మి వేగం అందుకునే వారట.


మా తాతయ్య స్వయంగా లంక పుగాకు పెద్ద రెమ్మలు తెచ్చి వెదురు బద్దల మధ్య కట్టి కుంపటి బొగ్గుల సెగ మీద కావల్సిన రంగు వచ్చే వరకు కాల్చి వెదురు బద్దల మధ్య నుంచి పైకి తీసి ఆ వేడి మీదే ఆవు నెయ్యి గుల్లసున్నం పట్టించి కల్వంలో నూరి గుడ్డతో వస్త్రకాలితం పట్టి పొడుం తయారు చేసి చేతి డబ్బాలో నిలవ ఉంచుకుని వాడుకునే వారట. నిజంగా ఇంటి పొడుం ఘాటే వేరు.

పూణేలో కొడుకు దగ్గర ఉంటున్న రిటైర్డ్ స్కూల్ మాస్టరు సుందరం గారు రాజమండ్రి నుంచి వచ్చిన బావమరిది భీమశంకరం వద్ద సుతి మెత్తగా సుత్తి కొట్టడం మొదలెట్టారు.

"ఇదీ అన్నయ్యా! ఈయన వరస. ఇంటికి ఎవరైన వస్తే చాలు నశ్యం నశ మొదలెడతారు. ఇక్కడ మాకు దగర్లో ఒకరిద్దరు తెలుగు కుటుంబాల వారు ఉంటున్నారు. వీలున్నప్పుడు వారు కాలక్షేపానికే వస్తే... ఈయన ఇక్కడ అసలైన నశ్యం దొరుకుతుందా, ఇప్పటి తరం మనుషులు పొడుం అలవాటు లేక నశ్యానికి కరువొచ్చిందని... పుగాకు ఉత్పత్తులు ప్రభుత్వాలు నిషేదించడం మరీ ఇబ్బందిగా మారిందని, అలవాటు వదులుకో లేక కాఫీ పొడిలో గుల్లసున్నం పొడి కలిపి పీల్చవలసి వస్తోందని, కనీసం సీనియర్ సిటిజన్స్‌కైన గవర్నమెంట్ స్పెషల్ కోటా కింద నశ్యం సప్లై చేస్తే బాగుండేదని ఇంటికి వచ్చిన వారి దగ్గర నస పెడుతుంటే వాళ్లా రావడం తగ్గించేసారు." అన్నయ్యకు గోడు వెళ్ల బోసుకుంది సుభద్రమ్మ.

ఎవరెన్ని విధాలుగా నశ్యం గురించి నస పెట్టినా అలవాటు పడిన ప్రాణం అటు ఆ అలవాటు మానుకోలేక... ఇటు గత నశ్యపు వైభవం మరచిపోలేక సతమతమవుతూ... రిటైరయిన జీవితం దిగాలుగా గడపసాగారు సుందరం మాస్టారు.

ఆఫీసు పని మీద పూనే వచ్చిన యల్.ఐ.సి. డెవలప్‌మెంటు ఆఫీసర్ భీమశంకరం... సుందరం బావగారి నశ్యం పాట్లు విని... నవ్వడం తప్ప ఏమీ చెయ్యగలడు చెప్పండి!




# నెల నెలా నవ్వుల వెన్నెల




ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా ఒక అంశం మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.

## ఈ నెల అంశం- గాలి మేడలు





















ఇగో!సిమ్మాద్రీ! నువ్వు కట్టిన గాలిమేడలకీ
ప్రాపర్టీ టేక్సు కట్టాలయ్యా!!


వాయుదేవుడి పర్మిషన్ లేకుండా గాలిమేడలు
కట్టేవు.. తెలిసిందంటే తుఫానుతో కూల్చేస్తాడు!
వెంటనే రెగ్యులరైజ్ చేయించుకో! నారాయణా!!
సుందరం



ఈ మేడలు మన సుబ్బారావువేరా.. కరోనాటైంలో
ఆక్సిజన్ సిలిండర్లు అమ్మి
కట్టాడు.....


ప్రజా వేదికను కూల్చినంత సులభంగా
ఈ "గాలి మేడల్ని" కూల్చేయగలరా?!




పెండేల


'గాలి మేడల' గోపిను ప్రేమించాను
ఏక మేడల ప్రకాశ్‌కు మనసిచ్చాను
చివరికి మేడ లేని పెంకుటిల్లు వాడితో పెళ్ళయ్యింది
LOVE



# కెమేరాతో తిరిగొస్తా!



బొందల నాగేశ్వరరావు
9500020101

**"అంటే మన షూటింగు కోసం డి5 కెమేరాను పిల్లాడి చేత కొనిపించుకొని ఇండియాకు తెస్తావన్నమాట!" అడిగాడు కెమేరామ్యాన్ కం డైరెక్టరు కోటయ్య, రైటర్ కం ప్రొడ్యూసర్ పోలయ్యతో.**

**"అవును కోటయ్యా! చెన్నైలో దాని రేటు నాలుగు లక్షలు. అదే అమెరికాలో అయితే రెండులక్ష లేనట... ఎటూ పిల్లల వద్దకు వెళుతున్నాను కాబట్టి మా వాడిచేత ఆ కెమేరాను కొనిపిస్తా! దాన్ని ఇండియాకు తెస్తా! స్మాల్ బడ్జెట్‌తో నా కథను నీ చేత సినిమాగా తీయిస్తా!" అని నవ్వాడు స్థూలకాయాన్ని వూపుకొంటూ పిల్లలకోసం కొన్న తినుబండారాలను పేద్ద సూటు కేసులోకి సర్దుతూ ప్రొడ్యూసరు పోలయ్య.**

"ఏమో!.. కొడుకూ, కోడలికి, పిల్లలకు ఇక్కణ్ణుంచి నువ్వు తీసుకు వెళుతున్న బట్టలు, బంగారం, తినుబండారాలకు, నీ సూటు బూటుకు, తలకేసుకున్నడైకి అయిన ఖర్చును చూస్తుంటే శుభ్రంగా ఆ డబ్బుతో ఇక్కడే కెమేరాను కొనుక్కొని సినిమాను తీయొచ్చునన్నది నా అభిప్రాయం!" అన్నాడు కోటయ్య.

"ఓయ్ కోటయ్యా!... నీ పని డైరెక్షను చేస్తూ బొమ్మతీయటమే! అంతటితో ఆగి షూటింగుకు ఏర్పాట్లు చేసివుంచు!..." అని అంటుండగా... ఓలా టాక్సీ వచ్చి వాకిట్లో ఆగింది.

సూట్ కేసును మోయలేక మోసుకొంటూ తీసుకువెళ్ళి డిక్కీలో పెట్టి స్టయిల్‌గా వెళ్ళి... డ్రయివరు ప్రక్క సీటులో కూర్చొన్నాడు పోలయ్య భార్యకు టాటా చెపుతూ...టాక్సీ కదిలింది.

'ఏమిటీ కోటిగాడు ఇలా అయిపోయాడు. నిజంగా అమెరికా నుంచి కెమేరాతో వస్తాడా? అసలు ఈడి పిసనారి కొడుకు కోదండం కెమేరాను కొనిస్తాడా? ఏమిటో కెమేరా వస్తే షూటింగు. లేకపోతే అంతే సంగతులు!' అనుకొంటూ టాక్సీ వీధి మలుపు తిరిగేంతవరకూ చెయ్యూపాడు కోటయ్య.

✦✦✦

దాదాపు ఇరవై గంటల ప్రయాణం తరువాత... అమెరికాలోని హ్యూస్టన్ ఎయిర్ పోర్టులో దిగాడు పోలయ్య.

చెకింగ్ అయిన తరువాత లాంజ్‌లో కొడుకు కోసం చూశాడు.

కొడుకు కనబడలేదు. భాష అర్థంకాని దేశంలో దిక్కుతోచని పరిస్థితుల్లో భయంతో బిక్కు బిక్కు మంటూ దిక్కులు చూస్తూ నిల బడ్డాడు పోలయ్య .

అంతలో కొడుకు కోదండం వచ్చాడు.

కోటయ్యకు పోయిన ప్రాణం తిరిగొచ్చింది.

"హాయ్ నాన్న!" అంటూ హగ్ చేసుకొని లగేజీని, తండ్రిని కారులో వేసుకొని స్పీడుగా ఇంటి ముఖం పట్టాడు.

కారు ఇంటిముందాగింది.. మనవరాళ్ళిద్దరూ–

"హాయ్ గ్రాండ్‌ఫా!"అని చప్పట్లు కొడుతూ ఆహ్వానిస్తుంటే...

"బాగున్నారా మామయ్యగారూ! " అంటూ ఎదురు వచ్చి చేతిలో వున్న బ్రీఫ్‌కేసునందుకొంది కోడలు కాంతిశ్రీ.

కోడలితో "ఐయామ్ ఓకే" అన్నాడు పోలయ్య స్టయిల్‌గా!

పది రోజులు గడిచాయి.

ప్రతిరోజు భోజనాలప్పుడు కెమేరా గురించి కొడుక్కి గుర్తు చేస్తున్నాడు పోలయ్య.

అలా కెమేరాను గుర్తు చేసినప్పుడల్లా... కొడుకు కళ్ళను పెద్దవి చేసుకొని నవ్వుతాడే తప్ప కెమేరాను కొనివ్వటాన్ని గూర్చి అస్సలు మాట్లాడడు. అయినా నమ్మకంగా నిత్యం గుర్తు చేస్తూనే వున్నాడు పోలయ్య.

ఆ రోజు పిల్లలు బడికి వెళ్ళారు.

కోటయ్య వాకింగ్‌కి దగ్గర్లో పార్కుకు వెళ్ళాడు.

అప్పుడు– "ఏమండీ!... మామయ్యగారు




వూరెళ్ళటానికి ఇంకో వారమే వుంది. ఆయన అడిగిన కెమేరాను కొనిపెట్టరా?" భర్తను అడిగింది భార్య కాంతిశ్రీ.

"ఏమిటీ?! మా నాన్నకు కెమేరా కొనివ్వాలా!... ఎందుకూ? ముప్ఫై ఏడేళ్ళు వుద్యోగాన్ని వెలగ బెట్టిన దరిమిళ టెర్మినల్ బెనిఫిట్స్‌ని ఆయనకు నలభై లక్షలొస్తే తను రాసుకున్న చెత్త కథతో సినిమా తీస్తానని మొత్తం డబ్బు కాజేసుకున్నాడు ఒకడు. మరొకడు, డి5 కెమరాను తీసుకొస్తే లోబడ్జట్‌లో సినిమా తీస్తానన్నాడట. కోట్లు సంపాయిస్తాడట. అందుకు నాలుగు లక్షలు పెట్టి కెమేరా కొనివ్వాలట... అంటే నాలుగు లక్షలు నాకు బొక్క పెట్టటానికా? అయినా అంత డబ్బు ఖర్చు పెట్టుకొని ఇంతదూరం రాకపోతే... ఆ డబ్బుతో అక్కడే ఓ కెమేరాను కొనుక్కోవచ్చుగా!?"

"అలా అంటే ఎలాగండీ! మామయ్యగారికి కెమేరా కొనివ్వకపోతే... వూరెళ్ళకుండా మొండికేస్తారేమో!... పాపం కొనివ్వండి!" మామగారి మీద జాలితో అంది కోడలు కాంతిశ్రీ.

"అబ్బా! మా నాన్నపై నీకెంత జాలో!... అయితే నీ వొంటిమీది నగలన్ని వొలిచేస్తా. హాయిగా అమ్మేసి ఆ డబ్బుతో నాన్నకు కెమేరా కొనిస్తా!"అంటూ భార్య మెడలోని బంగారం మీద చెయ్యివేశాడు కోదండం.



భర్త చెయ్యిని ఆవలకు నెట్టి– "ఆహాఁ...నా నగల మీదే పడ్డాయా మీ కళ్ళు!... చస్తే ఇవ్వను. అయినా మీ తండ్రీ కొడుకుల మధ్య నేనెవరిని?... మీ సమస్యను మీరే తీర్చు కొండి !" అంది కాంతిశ్రీ.

"చూపుతా!..ఈ సమస్యకు పరిష్కారం రేపే చూపుతా! నాన్న కోరికకు ఓ ఎండ్ కార్డు వేస్తా!" అన్నాడు కోదండం సీరియస్సుగా.

"మీ ఇష్టం!" అంటూ కిచ్చన్లోకి వెళ్ళిపోయింది భార్య కాంతిశ్రీ.

మరుసటి రోజు వుదయం పది గంటలకల్లా దాదాపు ఇరవై కిలోమీటర్ల దూరంలో వున్న హె.ఇ.బి. మాల్‌కు తండ్రి కోటయ్యను తీసుకు వెళ్ళాడు కొడుకు కోదండం.

కారును పార్కు చేసి సరాసరి టివీ, కెమేరా, సెల్‌ఫోన్లు అమ్మే షోరూంలోకి కాలు పెట్టారు ఇద్దరూ.

కొడుకు కచ్చితంగా తనకు కెమేరాను కొనిస్తాడన్న నమ్మకం కలిగింది పోలయ్యకు.

ఆ సంతోషంతో వుక్కిరి బిక్కిరై య్యాడు.

షోరూం యజమానితో కొడుకు అమెరికన్ ఆక్సంటుతో ఇంగ్లీషులో ఏదో మాట్లాడాడు.

తండ్రి పోలయ్య ఆ కాలపు

## ఈ నెల ప్రోత్సాహక బహుమతి -రూ.500/-లు

**ప్రముఖ చిత్రకారులు**
**శ్రీ జె.నాగేశ్వరరావు గారు**
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి
**ఒక మంచి కార్టూన్‌కి**
**రూ.500/-లు**
బహుమతిగా
ఇస్తున్నారు.






బి.ఏ అయినా వాళ్ళ మాటల్ని అర్థం చేసుకో లేక నీళ్ళు నమలాడు.

షాపు యజమాని నవ్వి–

"ఆ డి5 కెమేరాలు... అవుట్‌డేట్ అయి పోయాయి సార్!... దాని తరువాత అడ్వా న్సుడు టెక్నాలజీతో ఎన్నో కెమేరాలొచ్చాయి. అక్కడుంచాం చూడండి!" అన్నాడు.

"చెప్పింది చెయ్యవయ్యా బాబూ!" అని అన్నాడు కొడుకు కోదండం తండ్రిని చూసి నవ్వుతూ.

షోరూం యజమాని నవ్వుకొంటూ లోని కెళ్ళాడు.

ఎక్కడో గొడౌన్లో వున్నరెండు డి5 కెమేరా లను బాగా తుడిచి తెచ్చి కోదండం చేతి కిచ్చాడు.

కోదండం వాటిని అటూ ఇటూ త్రిప్పి చూసి తండ్రికీ చూపించి ఓ కెమేరాను యజ మాని చేతికిచ్చి రెండు నిముషాల బొమ్మను తీసి తెరమీద వేసి చూపమన్నాడు.

"అలాగే" నంటూ తండ్రికొడుకుల సంభా షణలను రెండు నిముషాలు షూట్ చేసి తెర లేనందున తెల్లని గోడపై వేసి చూపించాడు షోరూం యజమాని.

అదిరిపోయి సంతోషించాడు కోటయ్య.

మరో అయిదు నిముషాల్లోఆ డి. 5 కెమేరా తన చేతుల్లో వుంటుందనుకొంటూ సినిమా డ్రీమ్‌లోకి వెళ్ళిపోయాడు.

అప్పుడు షోరూం యజమానితో ఏదో చెప్పాడు కొడుకు కోదండం.

"డబుల్ ఒకే!" అన్నాడు షోరూం యజ మాని నవ్వుతూ.

ఆ ఒకేలకు అర్థం తెలియక వాళ్ల ముఖా లను చూస్తూ హి..హి...హి అని ఇకిలించాడు పోలయ్య.

"పద నాన్నా వెళదాం!"అన్నాడు తండ్రితో కోదండం.

"అదేంట్రా!... కెమేరాను కొనలేదా?" నీరు కారిపోయి నిరుత్సాహంగా... అడిగాడు పోలయ్య.


"ఎవరన్నారు కొనలేదని? కొన్నాం! మీరు ఇండియాకు వెళ్ళకముందే ఆ కెమేరా మనింట్లో వుంటుంది. పద" అంటూ కారు వద్దకు దారి తీశాడు కోదండం.

కొడుకు మాటలకు ఓ ప్రక్క సంతోషిం చినా మరో ప్రక్క ఏదో తెలియని వెలితితో, బాధతో కారెక్కాడు కోటయ్య.

కోటయ్య చెన్నై ఏయిర్ పోర్టులో విమానం దిగి టాక్సీలో ఇంటికి వెళ్ళాడు.

"అమ్మయ్య! వచ్చారా!... నాకు సంతో షంగా వుందండి!"అంటూ ఫ్రిజ్‌లోని నీళ్ళ

## రామకృష్ణ ఫౌండేషన్ సమర్పించు...



# కామెడీ కళ్యాణం

బాటిల్ను తెచ్చి చేతికిచ్చి–

"మంచినీళ్ళు తాగండి! మీకో శుభవార్తను చెప్పాలి." అంటూ కిచ్చన్లోకి వెళ్ళింది భార్య.

మంచి నీళ్ళను గటగట తాగాడు... కోటయ్య.

బాటిల్ను టీపాయిమీదుంచి హాలుమొత్తం పరికించి చూశాడు.

బహుశా ఆ శుభవార్త  కెమేరా గూర్చి అయ్యుంటుందని.

అది కనబడలేదు అక్కడ.

మరి కెమేరా వచ్చిందా రాలేదా ఆలోచ నల్లో పడ్డాడు పోలయ్య.

అయిదు నిముషాల్లో కాఫీతో వచ్చి కప్పును భర్త చేతికందించి–

"కాఫీ తాగండి!" అంది కాంతిశ్రీ.

పోలయ్య కాఫీ తాగుతూ...

"శుభవార్తన్నావేమిటి?...అమెరికా నుంచి కెమేరాగాని వచ్చిందా?" ఖాళీ కప్పును టీపాయి మీద పెడుతూ అడిగాడు.

"కాదండీ! పిల్లాడు నాలుగు లక్షల రూపాయల్ని అకౌంట్లో వేశాడు... నగలు కొనుక్కోమని!"

షాక్ తిన్నాడు కోటయ్య.

అంటే కొడుకు కెమరాను కొనలేదన్న మాట!

అంతలో తన సెల్ ఫోన్ రింగయ్యింది.

అది కొడుకు వద్దనుంచే!


"హల్లో..." అన్నాడంతే!.

"నాన్నా! మీకు టెర్మినల్ బెనిఫిట్సుగా నలభై లక్షలొస్తే సినిమా తీస్తానని మొత్తం డబ్బు తగలబెట్టేసారు. ఆ డబ్బుతో అమ్మకంటూ మీరు ఏమీ చేయలేదు. నేను పంపిన ఈ డబ్బుతోనైనా కాస్త బంగారాన్ని కొని అమ్మ మెడలో వేయండి. వుంటా!" అని ఫోన్ కట్ చేశాడు.

ఆలోచనల్లో పడ్డాడు పోలయ్య.

'నిజమే! నాకంత డబ్బు వచ్చినా గుర్తుగా ఆమెకంటూ నేనేమీ చేయలేదు... పిల్లాడి డబ్బుతోనైనా ఆమె మెడను బంగారంతో మెరిపించాలి' అనుకొన్నాడు కోటయ్య... కెమేరాను కొనే వూసు, సినిమా తీసే మోజు మెల్లగా మరిచిపోతూ...














# మాటల్లేవ్! నవ్వులే!!







**మొదటి సంవత్సరం వివాహ వార్షికోత్సవం Vs**
**30 సంవత్సరాల వివాహ వార్షికోత్సవం**







పెండేల



METRO
TRAIN
వనజ






BIT COIN
ప్రేమ్...


MBBS M.D
GIRRRR



# హుష్... హుష్...!



యర్రాబత్తిన మునీంద్ర
8331844527

**రామేశం విచిత్రమైన వ్యక్తి.**

**అతనేది చేసినా చిత్రంగా చూస్తుంటారు జనం.**

**అందరూ పావురాలను పెంచుకుంటుంటే తను కాకులను పెంచుకుంటాడు.**

**ఆ కాకుల అరుపులు రామేశం భార్య అనసూయకి చిరాకు తెప్పించేవి. అనసూయ కాకులు అరిచినప్పుడల్లా హుష్... హుష్...అనడంతో అదే ఆమెకి ఊతపదంగా మారిపోయింది. వంట చేస్తూ ఉంటే కుక్కర్ విజిలొస్తే కూడా హుష్... హుష్... అంటూ నిశ్శబ్దాన్ని కోరుకుంటుంది.**

ఓ రోజు రామేశం ఇంటికి హడావిడిగా వచ్చాడు.

అనసూయతో ఏదో చెప్పబోతుంటే– హుష్...హుష్...అంటూ మాట్లాడనివ్వలేదు.

రామేశం ఎంత ప్రయత్నించినా అతని వల్ల కాలేదు. సరే నువ్వు కూడా పద అంటూ అనసూయతో పాటు బస్సెక్కేశాడు.

"ఏమైందండీ? ఎక్కడికెళ్తున్నాం?" అని అడిగింది.

బస్సు హారన్ కొట్టడంతో– హుష్...హుష్... అంటూ మళ్ళీ హుష్...పాట అందుకొంది.

మార్గమధ్యంలో బస్సుని ఆపి పోలీసులు తనిఖీ చేస్తున్నారు. రామేశం ఏదో తప్పయితే చేసినట్లున్నాడు కానీ... ఆ భయం కంటే అనసూయ ఎక్కడ 'హుష్... హుష్...' అంటూ పోలీసులకి కోపం తెప్పిస్తుందనే భయమే ఎక్కువైంది.

వెంటనే జేబులో ఉన్న కర్చీఫ్ తీసుకొని నోటికి కట్టేశాడు.

తను మాస్క్ వేసుకొని అద్దాలు పెట్టుకొని గుర్తుపట్టకుండా రెడీ అయిపోయాడు.

పోలీసులు దగ్గరికి వచ్చారు.

బస్సు పక్కనే ఎవరో పరిగెట్టడం చూసిన కానిస్టేబుల్ విజిల్ వేశాడు.

అంతే ఇంకేముంది. అనసూయ 'హుష్...హుష్...' అంటూ కానిస్టేబుల్ విజిల్ని లాగేసుకుంది.

కోపంతో రగిలిపోతున్న రామేశం ఏమీ చేయలేని పరిస్థితి. పోలీసులు అనసూయని పక్కన కూర్చోబెట్టి వెళ్ళిపోయారు.


రామేశం ఊపిరి పీల్చుకొన్నాడు. పరమేశం ఇంటికి వెళ్ళి అక్కడే తలదాచుకున్నాడు.

అనసూయ పరమేశం ఇంటి బయట కూర్చుని స్తంభంపై ఉన్న కాకి అరుపుకి 'హుష్...హుష్...' అంటుంటే...

పరమేశం– "ఏమిటి రామేశం ఈ 'హుష్...హుష్...'గోల!" అన్నాడు.

"ఏముంది... ఎవరు చేసిన కర్మ వారనుభవించక తప్పదు కదా! నా పిచ్చి ముదిరి దానికి నషాలానికి ఎక్కేసింది ఏం చేద్దాం!" అన్నాడు రామేశం.

"అంటే చెల్లెమ్మని ఇలాగే వదిలేస్తావా?" అంటూ పరమేశం 'అనసూయా' అని పిలిచాడు.




వెంటనే 'హుష్...హుష్...'అంటూ అనసూయ వచ్చి "అరవద్దన్నయ్యా! నాకు ఎవరు మాట్లాడినా 'కావ్...కావ్...' అనే వినిపిస్తుంది అంది.

"అంటే... మా మాటలన్నీ నీకు కావ్... కావ్... అనే వినొస్తాయా?" అంటూ పరమేశం ఆశ్చర్యంగా అడిగాడు.

"అయితే రామేశం ఇంట్లో ఎలా ఉంటున్నాడు?" అని అడగడంతో...

రామేశం– "కాకి భాష కొంచెం నేర్చుకొని అలా అలా కానిచ్చేస్తున్నా!" అన్నాడు.

పరమేశం– "కాకులని తరిమేస్తే కొంత కాలానికి మామూలు అయిపోతుంది కదా!" అన్నాడు.

"భలే వాడివిరా! అది నా ప్యాషన్ రా!" అన్నాడు రామేశం.

"ఏంట్రా! ఇంకోసారి చెప్పు! ఇంట్లో బంగారంలాంటి మనిషిని హుష్..కాకిలా వీధుల్లో విసిరేసి... ప్యాషన్ అంటున్నావా? దీనికి అంతకంత అనుభవిస్తావు చూడు!" అంటూ పరమేశం తిట్టిపోశాడు.

పోలీసులు ఎలాగో కనిపెట్టి పరమేశం ఇంటికి వచ్చేశారు.

రామేశాన్ని స్టోర్ రూంలో దాచేసి, అనసూయ నోటికి ప్లాస్టర్ వేసి ఒక బెడ్‌రూంలో ఉంచాడు పరమేశం.

పోలీసులు రామేశం కోసం గాలిస్తున్నారు.

పరమేశం పోలీసుతో– "సార్! రామేశం ఎంత డబ్బులు మోసం చేశాడు?"అని అడిగాడు.



"అందరి దగ్గర చీటీలు కట్టించుకొని పారిపోయాడు. ఇప్పుడు దొరికితే ఏం చేస్తారు సార్!..." అని అడిగాడు.

"ఏముంది...రెండేళ్ళు జైలు శిక్ష... జరిమానా వేసి కౌన్సెలింగ్ ఇచ్చి డబ్బును రికవరీ చేస్తాం." అని కానిస్టేబుల్ చెప్పాడు.

ఇంతలో అనసూయ బయటికి వచ్చేసింది.

"ఈమె ఎవరు? నోటికా కట్లు ఏమిటి?" అన్నాడు కానిస్టేబుల్.

"ఆమె నా చెల్లి. ఆరోగ్యం సరిగ్గా లేదు!" అని పరమేశం చెప్పాడు.

కట్లు విప్పి కూర్చోబెట్టారు. కానిస్టేబుల్ ప్రతి రూంని లాఠీతో కొడుతుంటే... అనసూయ కంట్రోల్ చేసుకోలేక పోయింది.



"హుష్...హుష్..." అంటూ లాఠీ లాక్కుంది.

కానిస్టేబుల్‌కి బస్సులో జరిగిన సంఘటన గుర్తొచ్చి–"నిజంగా ఈమె నీ చెల్లెలేనా?" అని పరమేశం వీపుపై లాఠీతో ఒక్క బాదు బాదాడు. పరమేశానికి చుక్కలు కనపడ్డాయి... నొప్పికి తాళలేక ఏడుస్తుంటే... అప్పుడు కూడా అనసూయ "హుష్...హుష్..." అంటుంది.

"వాళ్ళ ఆయన కాకులని పెంచితే వాటిని కంట్రోల్ చేయడం వల్ల ఇలా తయారయింది!"అని చెప్తూనే... లాఠీ దెబ్బలకి తట్టుకోలేక పరమేశం, రామేశం అక్కడ ఉన్నాడని కానిస్టేబుల్‌కి చూపించేస్తాడు.

అంతే! ఇంకేముంది రామేశానికి ఒంటిమీద ఎరుపెక్కని ప్రదేశమే లేదంటే నమ్మండి.

రామేశం, కాకులని పెంచటం కోసం అప్పులు చేయడమే కాకుండా... భార్యని 'హుష్..హుష్..'అంటూ పిచ్చిపట్టేలా చేయడం నేరంగా భావించి రెండేళ్ళ శిక్షని నాలుగేళ్ళు చేశారు.

రామేశం తీసుకున్న అప్పు మొత్తాన్ని ఆస్తులన్నీ అమ్మి కట్టించేశారు.

'హుష్...' ఇదంతా బయటెవరికి చెప్పకండి... సరేనా.... చెప్తున్నానా?! హుష్...హుష్...!

# భువనేశ్వర్‌లో ఘనంగా జరిగిన ప్రపంచ కార్టూనిస్ట్‌ల దినోత్సవ వేడుకలు

దీ. 6-5-2022, 7-5-2022 తేదీలలో ఒడిషా రాజధాని భువనేశ్వర్ పట్టణంలో ఒడిషా కార్టూనిస్ట్స్ అకాడెమీ వారి ఆధ్వర్య వంలో ప్రపంచ కార్టూనిస్టు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ముఖ్యఅతిథి సి.ఎం. అడ్వైసర్ ఆసీత్ కుమార్ త్రిపాఠీ విచ్చిసి కార్టూన్ ఎక్జిబిషన్ ప్రారంభించారు.

గౌరవ అతిథిలుగా సీనియర్ కార్టూనిస్టు సుధాన్షుదాస్, సంబద్ దిన పత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ అరబింద దాస్, ధరిత్రి ఒడియా దినపత్రిక చీఫ్ న్యూస్ ఎడిటర్, జితేంద్ర నాయకి విచ్చేసారు. శ్రీ కే.కే.రథ్ (శ్రీ కమలా కాంత రథ్ కార్టూనిస్టు) గారి బృందం చక్కగా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాట్లు చేశారు.

మొత్తం 27 మంది కార్టూనిస్టుల 170 కార్టూన్లను ప్రదర్శనలో ఉంచారు. అందులో ఒడిషాలో నివసిస్తూ తెలుగు మూలాలున్న కార్టూనిస్టులు శ్రీఆరిశెట్టి సుధాకర్, శ్రీ శేఖర్‌బాబు, మరియు శ్రీ నందీష్ గార్లవి పదేసి కార్టూన్లు చొప్పున ప్రదర్శనలో ఉంచారు.

అనంతరం శ్రీయుతులుశేఖర్‌బాబు, సుధాకర్ గార్లని, చీఫ్ గెస్ట్ దుశ్శాలువతో సన్మానించారు. ముందురు శేఖరబాబు, సుధాకర్ గారిని కార్యవర్గ సభ్యులుగా నియమించినట్టు తెలిపారు.

కార్యక్రమంలో హాజరయిన కార్టూనిస్టులందరినీ ఘనంగా సన్మానించారు. స్థానిక ఫైన్‌ఆర్ట్స్ కాలేజి విద్యార్థులతో ఇంటరాక్షన్ కూడా చాలా బాగా జరిగింది. రెండురోజుల కార్టూన్ల ప్రదర్శనను స్థానిక ప్రజలు చాలామంది తిలకించి బాగుందని మెచ్చుకున్నారు.

శ్రీముందూరు శేఖర్ బాబుగారికి, శ్రీనందీష్ గారికి మరియు శ్రీసుధాకర్ గారికి తెలుగు కార్టూనిస్టుల తరపున అభినందనలు.














# కార్టూన్లు


ముందు ప్రియా అన్నాడు
ఒక్కటిచ్చుకునే వరకు
అక్కా అంటున్నాడు...


కంగ్రాట్యులేషన్స్ సుర్నాథం, లేటయినా హెడ్ ఆఫీస్ నీ సర్వీసెస్ గుర్తించి ప్రమోషన్ ఇచ్చారోయ్!
ఇంకా ఇప్పుడెందుకు సార్ ప్రమోషన్! వచ్చేవారమే నా రిటైర్మెంట్!


పెట్రోల్ ధర భరించలేను. కరెంట్ బండి కొందామంటే బ్రతికుండగానే దహనం చేసేస్తుందేమోనన్న భయం. డింగ్ మని మాయమై కావాల్సినచోటికి వెళ్ళే మంత్రం ఉపదేశించండి స్వామి.


చూశావా! కంపెనీల కంపు డ్రైనేజీ వాసనొస్తుంది. ఊరికి దగ్గరలో మన కుటీరం వద్దంటే విన్నావా స్వామి


పాపం...నా వలన సర్వం కోల్పోయినా నా మీద ప్రేమ ఇంకా పోలేదు పానీ పూరికి డబ్బులు తీసుకోలేదు పిచ్చి వెధవ...
T.R.బాబు


మన ఊరి ఫ్రెండ్స్
వాట్సప్ గ్రూప్ అడ్మిన్
M.A.రవూఫ్

# కొసమెరుపు కథ



గంగాధర్ వడ్లమన్నాటి
9908445969

**"ఏవిటండీ వెంగళరావ్ గారూ ఇది... నేను కథల పోటీ విషయమై మీకేం చెప్పాను? మీరేం చేశారు?!..." అడిగాడు సుబ్బారావ్ అసహనంతో ఊగిపోతూ...**

**"మీరు మీ కథల పోటీకి నన్ను న్యాయనిర్ణేతగా వ్యవహరించమన్నారు. సరే అని నేను పెద్ద మనసుతో న్యాయనిర్ణేతగా వ్యవహరించాను."**

**"అది కాదయ్యా మహానుభావా! నేను మిమ్మల్ని ఎలాంటి కథలను ఎంపిక చేయమన్నాను? మీరెలాంటి కథలను ఎంపిక చేశారూ అని." అడిగాడు ముందున్న బల్లని చేత్తో దబ దబా బాదేస్తూ.**

"ఓహ్ అదా మీరంటున్నది! పదహారణాల తెలుగు కథ, నిబంధనలు చక్కగా పాటించినవీ, కథలో కొసమెరుపు ఉన్నవీ మీరు ఎంపిక చేయమన్నారు. తూచా తప్పకుండా నేను కూడా అచ్చం అలాంటి కథలనే ఎంపిక చేసి, పోటీ ఫలితాలు కూడా ఇందాకే మీకు పంపాను."

"మీరేం మాట్లాడుతున్నారో అర్థం అవుతుందా వెంగళరావ్‌గారూ!" అడిగాడు నెత్తి మీద చెయ్యి పెట్టుకుని.

"అర్థం అయింది. నేను ఎంపిక చేసిన ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతి కథలని మీరు సరిగా చదవలేదని మాత్రం స్పష్టంగా అర్థం అయింది." చెప్పాడు వెంగళరావ్ వ్యంగ్యంగా.

"నేను చదవకపోవడం ఏంటి నాన్సెన్స్! నాకు బీపీ తెప్పించే మాటలు మాట్లాడకండి."

"అసలు ఆ తృతీయ బహుమతి కథ పాడెక్కిన శవం అనే కథకి బహుమతి ఎందుకు ఇచ్చినట్టు?" అడిగాడు.

"మీరు ఆ కథ చదివి కూడా, ఎందుకు ఇచ్చారూ అని మళ్ళీ నన్ను అడుగుతున్నారా! అది పదహారణాల కథ సార్! అందుకే ఆ కథకి తృతీయ బహుమతి ఇచ్చాను!..." చెప్పాడు వెంగళరావ్.


అతని మాటలు వింటూనే, పళ్ళు పట పటా కొరుకుతూ...

"ఆ కథ బ్రిటీషర్స్ కాలం నాటిది అని మొదలుపెడతాడు రచయిత. ఆ తర్వాత కథ మొత్తం పాడే, పాడె మీద శవాన్ని మోయడంతోనే సరిపోయింది కదా! అది పదహారణాల కథ ఎలా అవుతుందయ్యా మహానుబావా!" అడిగాడు టప టపా నెత్తి కొట్టుకుంటూ.

"ఆ కథ మరోసారి టూకీగా వినండి, అది పదహారణాల కథే ఎందుకయ్యిందో మీకే అర్థమైపోతుంది." అని కాస్త గొంతు సవరించుకుని– "ఓ నలుగురు యువకులు కలిసి ఆ పాడె వెనకాల నడుస్తూ వెళతారు. అలా వెళుతుండగా, శవం మీద నుండి డబ్బులు రాలి పడుతూ ఉంటాయి... అలా రాలి పడిన డబ్బులన్నీ వారు ఏరుకుంటారు. అన్నీ కలిపితే పదహారణాలౌతాయి. వాటిని ఆ నలుగురు యువకులూ, నాలుగు, నాలుగు అణాల చొప్పున పంచుకుంటారు. అంటే ఈ కథలో పదహారణాలు ఉన్నాయి కనుక... ఈ కథకి తృతీయ బహుమతి ఇచ్చాను. తప్పా చెప్పండి!" అడిగాడు వెంగళరావ్ గట్టిగా ప్రశ్నిస్తూ.

అది విన్న సుబ్బారావ్ మరోసారి టప టపా నెత్తి కొట్టుకుని–

"నిన్ను తగలెయ్యా! పదహారణాల కథంటే అదా!" అని కళ్ళుమూసుకుని కాస్త శాంత పడి... "మిమ్మల్ని పెద్ద తిట్లు తిట్టాలన్నంత కోపం వస్తోంది నాకు." అని మళ్ళీ ఓ క్షణం ఆగి కాసిన్ని మంచినీళ్ళు తాగి... "పోనీ ఆ కథ వదిలిపెట్టండి. కనీసం ఆ ద్వితీయ బహుమతి కథ ఎంపికలోనైనా మీరు కాస్త శ్రద్ధ పెట్టి ఉంటే బావుండేది. నేను ఎన్నిసార్లు ఎన్ని రకాలుగా చదివినా ఆ ద్వితీయ బహుమతికి ఆ కథని అలా ఎలా ఎంపిక చేశారో అర్థమై చావలేదు. ఆ కథలో భార్య, తన పుట్టినరోజున పట్టు




చీర కొనమని ఏడ్చి పెడబొబ్బలు పెడుతుంది... కానీ భర్త, చీర కాదు కదా కనీసం కర్చీఫ్ కూడా కొనని తెగేసి చెప్పేస్తాడు. దాంతో ఆమెకి కోపం పెచ్చు పెరిగిపోయి, అతను రుద్దుకునే నల్ల షాంపులో హెయిర్ డై కలిపేస్తుంది. దాంతో అతను తల రుద్దుకుని స్నానం చేయగానే మసి బొగ్గులా తయారౌతాడు.

ఆ కోపంతో ఆ భర్త, భార్యని చెంప దెబ్బ కొడతాడు. దాంతో ఆమె కోపంతో ఊగిపోయి... ఒక పేజీ మొత్తం అతన్ని తిట్టిపోస్తుంది. చివరికి మొగుడు పెద్ద మనసు చేసుకుని ఒక సారీ చెప్పగానే కథ ముగుస్తుంది. ఇది సాధారణ ప్రచురణకి కూడా అర్హమయ్యే కథ కాదు. అలాంటి కథ, అలా ఎలా ద్వితీయ బహుమతికి అర్హమైంది!?" బుర్ర గోక్కున్నాడు

"అక్కడే మీరు పప్పులో కాలేసారు. మీరు ఇచ్చిన ప్రకటనలో కథ ఏడు వందల పదాలకు మించరాదు అని ఉంది. దాంతో రచయిత్రి ఎంతో తెలివి తేటలతో సరిగ్గా కథ మొత్తం యాభై పదాల్లో రాసి, మిగిలిన ఆరు వందల యాభై పదాలూ తిట్లతో రాసి కథ ముగించింది. అంటే, ఏడు వందల పదాలకి మించి, ఒక్కటంటే ఒక్క పదం కూడా ఎక్కువ రాయకూడదని ఆ రచయిత్రి చక్కగా ఆలోచించి కథని అలా ముగించిందని అర్థం చేసుకున్నాను. నిబంధనలు అంత చక్కగా పాటించింది కనుకే ఆమె కథకి ద్వితీయ బహుమతి ఇచ్చాను" చెప్పాడు గర్వంగా


"అవ్వ! ఇది వింటే ఎవరైనా ముక్కుతో నవ్వుతారు. మీరు మామూలుగా మాట్లాడుతున్నారో లేక మందులో మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు.



## ఈ నెల ప్రోత్సాహక బహుమతి -రూ.500/-లు



కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో **శ్రీకుప్పచ్చి సుందరేశయ్య, శ్రీమతి సత్యవతి వార్లు** (కోవూరు) కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**




ఇపుడు మిమ్మల్ని గొంతు పిసికి చంపేయాలన్నంత కోపం వస్తోంది." అని ఓ క్షణం ఆగి, బీపీ మాత్ర వేసుకుని, కొంచెం నిదానించి...

"పోనీ ద్వితీయ, తృతీయ కథలంటే ఏదో కొంచెం సర్దుకోవచ్చు. కానీ ఆ ప్రథమ బహుమతి ఇచ్చిన కొసమెరుపు కథ కూడా సాదా సీదా మామూలు కథలానే చప్పగా ఏడ్చింది! అందులో ఏం ప్రత్యేకత ఉండి చచ్చిందనీ?" అడిగాడు పళ్ళు బిగించి.

"రచయిత కథంతా ఒకలా నడిపాడు. కానీ చివరకు రాగానే అతని తెలివితో కథ కొస మెరుపుతో ముగించాడు. నాకు అది బాగా నచ్చి దానికి మొదటి బహుమతి ఇచ్చాను."


"అందులో కొసమెరుపా!... మైసూర్ బోండాలో మైసూర్‌లా, ఆ కథ పేరే కొస మెరుపు కథ. కానీ కథలో మాత్రం అదెక్కడా లేదు. ఒక బస్టాప్‌లో ఇద్దరు ప్రేమికులు... నాకు గుండె ధైర్యం ఎక్కువ అంటే నాకు గుండె ధైర్యం ఎక్కువ అని కథ చివరి వరకూ కొట్టుకు చస్తారు... చివరికి వర్షం పడే ముందు, ఓ పెద్ద మెరుపు రావడంతో ఇద్దరూ భయంతో అల్లుకుపోయి, గట్టిగా కావలించుకుంటారు. ఇదీ కథ!... ఇందులో కొస మెరుపు ఎక్కడ ఉండి చచ్చిందనీ" అడిగాడు సుబ్బారావ్ అయోమయంగా.

"మీరు అక్కడే మురిక్కాలువలో కాలేసారు. కథ కొసకి వచ్చాక, మెరుపుతో ముగించాడు కదా!..." అన్నాడు వెంగళరావ్ పెద్ద లాపాయింట్ తీసినట్టు.

ఆ సమాధానం విన్న పోటీ నిర్వాహకుడు సుబ్బారావ్, ఆవేశంతో ఊగిపోయి అప్రయత్నంగా అర గుప్పెడు జుత్తు పీకేసుకుని–

"ఛీ! మిమ్మల్ని నమ్మి ఈ కథల పోటీకి న్యాయనిర్ణేతగా వ్యవహరించమన్నందుకు నన్ను నేను కత్తితో పొడుచుకోవాలి... అసలు మిమ్మల్ని కాదు అనాల్సింది... మన వెంగళ రావంటే పెద్ద అదీ... ఇదీ... అని నాకు చెప్పిన ఆ పిల్లబాబుని అనాలి!... " అని ఫోన్ కట్ చేసేసి మరో బీపీ మాత్ర మింగి...

'ఇలాంటి వాడు ఒక్కడు చాలు... మాటలతో, చేతలతో మర్డర్ చేయడానికి. చివరి నిముషంలో ఇలాంటి ఫలితాలు చెప్పి... నేను కూడా ఇప్పుడు ఏం చేయలేని పరిస్థితిని కల్పించి, ఇరుకున పెట్టిన ఇలాంటి వాడికి న్యాయనిర్ణేతగా పెట్టినందుకు నా చెప్పుతో నేనే కొట్టుకోవాలి... పగోడికి కూడా వీడితో పరిచయం వద్దు!" అనుకుంటూ ఏడ్వాలనుకుని... బాగుండదని ఓ ఏడ్పుగొట్టు నవ్వు నవ్వాడు సుబ్బారావు!



## హాస్యానందం పత్రికను బహుమతిగా మీ కిష్టమైనవారికి పంపండి.

ప్రతినెలా ఆరోగ్యకరమైన హాస్యంతో, ఇంటిల్లిపాదిని అలరిస్తున్న ఏకైక హాస్య పత్రిక హాస్యానందం తెలుగు మాసపత్రిక.

**రెండేళ్ళచందా- రూ 500/- ✦ జీవితచందా- రూ 5000/-**

మీరు మీ మిత్రులకు / బంధువులకు పత్రిక రెగ్యులర్‌గా పంపించమని **గిఫ్ట్ సబ్‌స్క్రిప్షన్** (బహుమతిచందా)చెల్లిస్తే... మేము ప్రతినెలా మీరిచ్చిన మీ మిత్రుడు/బంధువు చిరునామాకు పోస్టులో పత్రికని పంపిస్తాము. ఆ పత్రిక కవరుపై "**Gift from .....**" అని మీ పేరు వేస్తాము. కాబట్టి నేడే మీరు గిఫ్ట్ చందాను (రెండేళ్ళుగానీ/జీవితచందాగానీ) చెల్లించండి.

మీ చందాని గూగుల్‌పే / ఫోన్ పే ద్వారా గాని పంపించగలరు.
చిరునామా వాట్సాప్ నెంబర్‌కు పంపగలరు.
మీరు పంపవలసిన నంబరు- **98496 30637**

## జీవిత చందా- రూ.5000/-

**జీవిత చందాదారులకు ఆఫర్లు:**

✦ వీరికి పత్రిక ప్రతినెలా రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.

✦ సంవత్సరంలో ఒక నెల వీరి కోరిక మేరకు 'శుభాకాంక్షలు' ప్రకటన ప్రచురిస్తాం!

**మరిన్ని వివరాలకు**
**9849630637 నెంబరకు**
**సంప్రదించండి!**







**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక... సుబ్బారావు. అప్పన్నలు పోలీస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళతారు. ఖాళీ టైంలో ఒక గుర్రపు బండిని మాట్లాడి సిటీ చూడ్డానికి బయలుదేరుతారు...

ప్రస్తుతం...

**"అబ్బే... అది కాదండీ... పాపం గుర్రాన్ని కూడా చూసారుగా... బక్క పీనుగు!" అన్నాడు సుబ్బారావు.**

**"మీరు ఎన్నైనా చెప్పండి! మీ గోదారోళ్ళకు వ్యవహారం తెలీదు!" అన్నాడు అప్పన్న.**

**"మాకు వ్యవహారం తెలుసండీ... దానితోపాటు... మాకు కాస్త జాలి, దయ మరీ ఎక్కువ!" అన్నాడు సుబ్బారావు.**

**హుసేన్ సాగర్ వచ్చేదాక, బేరం ఆడడంలో ఏ జిల్లా వాళ్లు గొప్ప అనే చర్చ సాగింది.**

**"బాషా, హం పైసల్ మార్చుకోవాలి హై!" అన్నాడు సుబ్బారావు.**

"ఠీక్ హై షాబ్!" అని బాషా, గుర్రపు బండిని ఓ పక్కన ఆపి... "షాబ్! ఉదర్ దేఖో!" అని చూపించాడు.

హుసేన్ సాగర్ రోడ్డుకు ఓ పక్కన, పోలీస్ పోస్ట్ ఉంది. దాన్ని ఆనుకుని... రెండు చెక్క గదులు... వాటి ముందు 'కరెన్సీ ఎక్స్చేంజ్' అనే బోర్డ్ కనిపించాయి.

"ఆప్ జాకే ఆవో షాబ్!... నేను ఈడనే ఉంటాను! " అన్నాడు బాషా.

ఇద్దరు, గుర్రంబండి దిగి... అటు వైపు నడిచారు.

వీళ్ల అదృష్టం కొద్దీ, అక్కడ ఆంగ్లేయుడు

కూర్చొని ఉన్నాడు. భాషా సమస్య తప్పింది.

వీళ్ళ ఐడెంటిటీ కార్డులు పరిశీలించి... చిరునవ్వు నవ్వి... "ఎంత కరెన్సీ కావాలి?" అన్నాడు.

సుబ్బారావు, అప్పన్న చెరో పది రూపాయలు బ్రిటీష్ కరెన్సీ ఇచ్చారు.

ఆ ఆంగ్లేయుడు, వాటికి తగిన మూల్యం లెక్క కట్టి, నిజాం కరెన్సీని వారికి అందించాడు. ఇద్దరూ, అతనికి ధన్యవాదాలు చెప్పి, గుర్రపు బగ్గీ ఎక్కారు.

గుర్రం, హుసేన్ సాగర్ జలాశయాన్ని చూస్తూ, ఉత్సాహంగా ఉరకలు వేసింది.

ఇద్దరూ, బండిలో నుండి ఆసక్తికరంగా హుసేన్ సాగర్‌ను చూసారు.

"మేము తాగేది ఈ పానీయే షాబ్!" అన్నాడు భాషా.

"ఓహో!" అన్నాడు అప్పన్న.

సుబ్బారావు, ఒక రాగి నాణాన్ని తీసి హుసేన్ సాగర్‌లో విసిరాడు.

అది గమనించిన బాషా... చిరునవ్వు నవ్వుతూ– "ఎందుకు షాబ్! మీ హిందువులు పైసల్ నీళ్లలో వేస్తరు?" అన్నాడు.

"రాగి నాణేలతో, నీళ్ళు శుద్ధి అవుతాయి బాషా. అందుకే విసురుతాం!..." చెప్పాడు సుబ్బారావు.

"అచ్చా!" అన్నాడు బాషా.

గుర్రం హుసేన్‌సాగర్‌ను దాటాక, గమనిస్తే, అడుగడుగునా పెద్ద పెద్ద తోటలు, ఉద్యానవనాలు కనిపిస్తున్నాయి. వాటి మధ్యన రోడ్డు. రోడ్డు మీద, పోలీసులు, అట్లాస్ సైకిళ్ళపైనో, నడిచో వెళుతున్న జనం.

"హైదరబాద్‌లో ఎన్ని తోటలున్నాయి?" అడిగాడు సుబ్బారావు.

"తోటల్ అంటే?" అడిగాడు బాషా.

"ఆ రమేష్ యాదవ్ ఏదో పదం అన్నాడే! ఆఁ!..బాగులు. ఎన్ని బాగులున్నాయి?" అడిగాడు సుబ్బారావు.

"ఓ..బాగ్! పార్కులా షాబ్..."

"ఆ..."

"ఓ... షానా ఉన్నాయి షాబ్! ఒక వంద ఉంటాయి!" అన్నాడు బాషా.


"అందుకే ఇంత చల్లగా ఉంది!" అన్నాడు అప్పన్న.

గుర్రం పరుగెత్తుతూ, ఓల్డ్ సిటీ ప్రాంతానికి వస్తుంటే అడిగాడు–

"షాబ్! హం కీసే జాయేంగే? పురానా పూల్ యా నయా పూల్?" అన్నాడు.

"కొత్త పూలు?... పాత పూలా?... అర్థం కాలేదు."


"షాబ్..పూలు నహీ షాబ్. పూల్..పూల్! అంటే, నీల్ల మీన కడతరు షాబ్... అది!"



## ఈ నెల ప్రోత్సాహక బహుమతి -రూ.500/-లు




**కార్టూనిస్ట్ శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి
**ఒక మంచి కార్టూన్‌కి**
**ప్రతినెలా 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.




రెండు నిమిషాల తర్వాత అర్థమయ్యింది!

"ఓహ్! బ్రిడ్జా?" అన్నాడు అప్పన్న.

"హా షాబ్! ఈడ పాత బ్రిడ్జ్ ఉండాది. కొత్తది బీ ఉండాది షాబ్! ఏ బిడ్జి మీదకెల్లి పోదాం షాబ్?"

"ఏదో ఒకటిలే!... తేడా ఏం ఉంది?..." అన్నాడు సుబ్బారావు.

"పురానా పూల్ మీన తినేటివి అమ్ముతరు షాబ్. ఆడ కూసోని, జరా మూసీ సూడొచ్చు. నయాపూల్ మీన ట్రాఫిక్ జరాఎక్కువ షాబ్!" అన్నాడు.

"ఐతే పురానా పూల్ మీది నుండి వెళ్ళు!"


బాషా, గుర్రపుబగ్గీని పురానాపూల్ వంతెన మీద ఓ పక్కన ఆపాడు. ఇద్దరూ దిగారు.

వంతెన మీద, పల్లీలు, బఠాణీలు, అల్ల మురబ్బ, కీర దోసకాయలు... ఇలా తిను బండారాలు అమ్ముతున్నారు.

ఇద్దరు, చెరో బఠాణీల ప్యాకెట్ కొను క్కొని, బాషాకు ఓ ప్యాకెట్ కొనిచ్చి...

వంతెన కింది నుండి పారుతున్న మూసీ నదిని చూడసాగారు.

"షాబ్! మూసీ నది వరదలు వచ్చి, షానా బ్రిడ్జిలు కూలిపోయినై... ఇదొక్కటే మిగిలింది షాబ్!" అన్నాడు బాషా.




ఇద్దరు, ఓహో... అన్నట్లు తలలూపారు.

ఖాదర్ బాషా, ఇంకో గుర్రపుబగ్గీ అతను కనిపిస్తే, అతనికి దగ్గరికి వెళ్ళి పలకరిం చాడు.

"సుబ్బారావు గారు, తల తిప్పకుండా నేను చెప్పేది వినండి, ఒక వ్యక్తి కీర దోసకాయలు తింటూ మనల్నే గమనిస్తున్నాడు అనిపి స్తోంది!" అన్నాడు అప్పన్న.

"ఏం! వాడికి మన బఠాణీలపై కన్ను పడిందా?"

"అబ్బా కాదు!... అనుమానాస్పదంగా చూస్తున్నాడు!"

"ఎలా ఉన్నాడు?" అడిగాడు సుబ్బారావు.

"పొట్టిగా, లావుగా ఉన్నాడు. తెల్ల చొక్కా, నల్ల ప్యాంట్ వేసుకొని ఉన్నాడు. దోసకాయ ముక్కలు తింటూ... మధ్య మధ్యలో మనల్ని చూస్తూ...కంగారుగా నది వైపు చూస్తు న్నాడు!" అన్నాడు అప్పన్న.

"మన వాలకం చూసి, ఏదో ఆసక్తికరంగా చూస్తున్నాడేమోలెండి... ఐనా, మనల్ని ఎవరైనా, ఎందుకు గమనిస్తారు?" అన్నాడు సుబ్బారావు.

"రావు గారు! మీ గోదావరి జిల్లా వాళ్లతో ఇదే సమస్య. అందరినీ సులభంగా నమ్మే స్తారు. పోలీస్ ఉద్యోగంలో ఉన్నాను. పైగా, విశాఖపట్నం వాడిని. వాసన చూసి, అది

కొర్రమీనో,కొమ్ముకోనాం చేపో ఇట్టే చెప్పయ్య గలను... వాడు, మనల్నే గమనిస్తున్నాడు.” అన్నాడు అప్పన్న.

ఓ ఐదు నిమిషాలు ఆ వంతెన మీద తిరి గాక... “పద బాషా!” అన్నారు.

ఇద్దరు, గుర్రం బండి ఎక్కారు.

గుర్రం ముందుకు కదిలింది.

ఆ పొట్టి వ్యక్తి, అట్లాస్ సైకిల్ మీద, గుర్రపు బగ్గీని అనుసరించసాగాడు.


ఐతే, ఆ వ్యక్తి వీళ్లను గమనిస్తున్నాడన్న విషయం... బాషాకు తెలుసని... వీళ్ళిద్దరికి తెలీదు. గుర్రపు బగ్గీ, పాముల్లా వంకరలు తిరిగి ఉన్న ఆ ఇరుకు సందులలో నుండి తిరుగుతూ, చార్మినార్ కట్టడానికి పది అడు గుల దూరంలో ఉన్న గుర్రపుబళ్ల స్టాండ్ దగ్గర ఆగింది.

ఈ గుర్రాన్ని చూడగానే, ఆల్రెడీ అక్కడున్న గుర్రాలు సకిలించాయి. అంటే, అవి పలక రింపులన్నమాట.

వాటి అర్థం బహుశ ఇది అయ్యుండ వచ్చు... ఓ నల్ల గుర్రం– “ఒరేయ్! ఎక్కడి నుండి వస్తున్నావ్ రా?”

బాషా నడిపిన బగ్గీకి ఉన్న గుర్రం–

“సికిందరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి వస్తున్నానురా! ఒకతనికి మాత్రమే సగం సగం ఉర్దూ వచ్చు. బేరం చేసే తెలివి తేటలు మాత్రం లేవు. ఇంకో అతనికి బేర మాడే తెలివి ఉంది కానీ భాష రాదు.”




“ఓ! ఐతే పోలీసులను మోసుకొచ్చావా?”

“ఔను! కోనసీమ, విశాఖ నుండి వచ్చారు!”

“వార్నీ! ఐతే మనోళ్ళే. నేను పుట్టింది భీమ వరం సూర్యవర్మగారి ఇంట్లో. తిన్నగా వాళ్ళు పెట్టింది తిని, రాజావారి ఇంట్లో పని చేసుకో కుండా... తగుదునమ్మా అని, కళ్ళెం తెంపు కొని పారిపోయి వచ్చాను. స్వేచ్ఛ, స్వేచ్ఛ అంటూ ఎక్కడెక్కడో అడవుల్లో తిరిగాను. ఓ త్రాష్టుడు నన్ను బంధించి, ఈ సాయబులకు అమ్మాడు. అప్పటి నుండి, రోజూ ఈ బండితో సహా జనాలను లాగుడే లాగుడు. లాగడం నాకు పెద్ద పని కాదు కానీ, రోజూ ఒకటే వీధులు. జీవితంలో కొత్తదనం లేదు!” అంది నల్ల గుర్రం.

“అబ్బా! నీ కథ నాకు తెలుసులేరా! కోన సీమ నుండి ఎవరైన వస్తే చాలు... నీ కథ గ్రామఫోన్ రికార్డ్ లా వేసి వినిపిస్తావ్. నాది అదే ప్రాంతం కదా! ఓ బ్రిటీష్ అధికారి లండన్ వెళుతూ, నన్ను చాంద్రాయణగుట్ట గుర్రాల సంతలో అమ్మేసి పోయాడు. ఈ ఉర్దూ మధ్యలో, మన తెలుగు మాట్లాడేవారిని చూస్తే అదో ఆనందం!” అంది బాషా గుర్రం.

సుబ్బారావు, అప్పన్న నాయుడు బండి దిగి ఒళ్ళు విరుచుకున్నారు.

“షాబ్! నేను ఈడనే ఉంటాను. మీరు చార్మినార్ ఎక్కి దిగుండ్రి. ఉస్‌కే బాద్ దుకాన్‌లల్ల షాపింగ్ చేసి రండ్రి. గల్లీల పతా తెల్వక పరేషాన్ గిట్ల ఐతే... చార్మినార్‌కి పోవాలె అని అడుగుండ్రి. దుకాన్ల ఉండేటోల్లు రస్తా సూపిస్తరు!...” అన్నాడు బాషా.

“సరే! మొత్తం ఓ రెండు మూడు గంటలు అవ్వొచ్చు!” అన్నాడు సుబ్బారావు.

“హా..హం కో పతా హై షాబ్. ఇస్కే బీచ్ మే... నేను ఈడనే చార్ పాంచ్ సవారీలు తీసుకపోతా షాబ్! మీరు ఈడికి వచ్చే టైంకు ఈడ ఉంటా...గోల్కొండా పోదం షాబ్!” అన్నడు బాషా.

“ఠీక్ హై!” అన్నాడు సుబ్బారావు.

అప్పన్న,సుబ్బారావు చార్మినార్ ఎక్కేందుకు టికెట్ కొన్నారు. టికెట్ మీద మొత్తం ఉర్దూలో రాసి ఉంది. ఏం రాసి ఉందో వారికి అర్థం కాలేదు. **(సశేషం)**



# VEDA NAGA FOUNDATION



Dr.K.S.S.V.Prasad
Founder

వైజాగ్‌లోని **'వేదనాగ ఫౌండేషన్'** కరోనా తగ్గుముఖం పట్టిన కారణాన తమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తున్నట్లు వ్యవస్థాపక అద్యక్షులు **డాక్టర్ ప్రసాద్ కల్లూరి** తెలియజేసారు. దీనిలో భాగంగా **మే 15వ** తేదీన విశాఖపట్టణం, పెందుర్తిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు జత దుప్పట్లు, తలగడ గలీబులు పంచినట్లు తెలియజేశారు.

జూన్ నెలలో ఒక గ్రామాన్ని ఎన్నుకుని మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో పాల్గొన్న అవసరార్ధులకు భోజనం, అవసరమైన మందులు అందజేయనున్నట్లు తెలిపారు.

ట్రస్టీలు **వై.జీవన దీప్తి, వెంకటభరణి కోన** ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

D.No-51-8-43/8, Flat No-303, Sita Enclave, Behind Eenadu Rytu Bazar,
Visakhapatnam-530 013, A.P, India,
email: vedanagafoundation@gmail.com, web: www.vedanagafoundation.co.in

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# PRIYANKA PANDA
DESIGNER STUDIO





## MEN

*Sherawani, suits,
blazers, tuxedo, shirts,
trousers, kurtas,
digital printed t-shirts*

## WOMEN

*Lehangas, blouses,
aari / maggam work,
long frocks, wester wear,
sarees, shararas,
palazzo, culottes*







**Designing & Stitching**

Priyanka Panda Designer Studio, Plot No-173, OU Colony, Shaikpet, Manikonda Road,
Hyderabad-500 008
Call: +919959222411. email: labelpriyankapanda@gmail.com

Hasyanandam June 2022. RNI No. APTEL 08387/01/1/2003-TC



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548